


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 | సంచిక : 347 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | శుక్రవారం 1 ఆగస్టు 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

# సుప్రీం తీర్పు అందరి గెలుపు..

## హాట్ టాపిక్‌గా ఎమ్మెల్యేల అనర్హత కేసు

- తమదే విజయమంటున్న బీఆర్ఎస్
- సత్యం ధర్మం గెలిచిందన్న కేటీఆర్
- స్పీకర్ ప్రాధాన్యాన్ని గుర్తించిందన్న కాంగ్రెస్
- బీఆర్ఎస్‌కు చెంప పెట్టులాంటిదన్న చామల
- స్వాగతిస్తున్నామంటున్న బీజేపీ
- హాట్ టాపిక్‌గా ఎమ్మెల్యేల అనర్హత కేసు




హైదరాబాద్ పెన్ పవర్:ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మూడు ప్రధాన పార్టీలు తమదే విజయమని చెప్పుకుంటున్నాయి. దీంతో గందరగోళం నెలకొంది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సూచిస్తూ సీజేఐ బెంచ్ ఇవాళ తీర్పు చెప్పింది. దీనిపై బీఆర్ఎస్ స్పందించింది. ఈ తీర్పు తాము ఊహించామని తెలిపింది. అదే సమయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. సత్యం, ధర్మం గెలిచిందని పేర్కొన్నారు. అదే సమయంలో పాంచ్ న్యాయ్ ని ప్రచారం చేసిన రాహుల్ గాంధీ సుప్రీం తీర్పును స్వాగతిస్తారని ఆశిస్తున్నట్టు చెప్పారు. రాబోయే మూడు నెలల్లో రాష్ట్రంలోని పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయని చెప్పుకొచ్చారు. అంతే స్థాయిలో కాంగ్రెస్ రియాక్ట్ అయ్యింది. తాము తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపింది. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పు బీఆర్ఎస్ కు చెంపపెట్టులాంటిదన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్ ప్రాధాన్యాన్ని గుర్తించిందని చెప్పారు. సుప్రీంకోర్టే అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ పగటి కలలు కన్నదని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సైతం ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఇచ్చిన తీర్పును స్వాగతించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. 2004 కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పుడు స్పీకర్ ఎమ్మెల్యేల విషయంలో కూడా నిర్ణయం తీసుకోలేదని, దాటా వేశారని అన్నారు. ఇప్పుడు స్పీకర్ నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నట్టు చెప్పారు. ఉప ఎన్నికలు వస్తే బీజేపీ అన్ని స్థానాల్లోనూ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

## మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు

- తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఈ వ్యవహారంలో స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు
- ఈ మేరకు సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ
- న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దీనిపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సీజే బీఆర్ గవాయ్ నేతృత్వం లోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్' అన్న సూత్రం వర్తించకూడదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, తెలంగాణలో 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ తరఫున గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌ని బీఆర్ఎస్ కోరింది. స్పీకర్ ఏ నిర్ణయమూ తీసుకోకుండా ఉండటంతో ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ హైకోర్టుకు వెళ్లింది. హైకోర్టు.. స్పీకర్‌ను 4 వారాల్లో

వివరాలు 2లో..

## పరిగిలో కాంగ్రెస్ పాదయాత్ర..

### ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ వెంట నడిచిన కాంగ్రెస్ శ్రేణులు



హైదరాబాద్ పెన్ పవర్:స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకారం గురువారం (జులై 31) పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. మీనాక్షి నటరాజన్ తో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. సాయంత్రం రంగారెడ్డి జిల్లా పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి కాంగ్రెస్

వివరాలు 2లో..

## శ్రీవారి ఆలయం ముందు రీల్స్ చేస్తే కఠిన చర్యలు... టీటీడీ వార్నింగ్

- కొంతకాలంగా తిరుమల శ్రీవారి ఆలయం వద్ద రీల్స్ చిత్రీకరిస్తున్న వైనం
- తీవ్రంగా పరిగణిస్తున్న టీటీడీ
- తిరుమల ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడాలని స్పష్టీకరణ

వివరాలు 2లో..



## సిగాచీ పరిశ్రమ పేలుడు.. తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- పరిశ్రమలో పేలుడు ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలు చేసిన కె. బాబురావు
- మృతుల కుటుంబాలకు ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదని పిటిషన్
- పరిశ్రమ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న పిటిషనర్

వివరాలు 2లో..



## కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరానంటే?: సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

- భద్రాచలం అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానన్న తెల్లం వెంకట్రావు
- నియోజకవర్గంలో ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ధీమా
- ఉప ఎన్నికలు వచ్చినా తిరిగి గెలుస్తానని ధీమా

హైదరాబాద్ పెన్ పవర్:ఫిరాయింపుల అంశంపై సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తానని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది, ఆ తర్వాత అధికార పార్టీలో చేరిన పదిమంది

వివరాలు 2లో..



## ప్రపంచంలో అత్యధిక వలసదారులు భారత్ నుంచే

- 2024 నాటికి వరల్డ్‌వైడ్‌గా 1.85 కోట్ల మంది ప్రవాస భారతీయులు
- ఇది ప్రపంచ వలసదారుల్లో 6 శాతం అన్న ఐక్యరాజ్యసమితి
- ప్రపంచవ్యాప్తంగా 30.4 కోట్ల మంది అంతర్జాతీయ వలసదారులు
- 2020లో ఈ సంఖ్య 27.5 కోట్లుగా ఉన్నట్లు వెల్లడి
- అత్యధికంగా యూఏఈలో 32.5 లక్షల మంది భారతీయులు



హైదరాబాద్ పెన్ పవర్: ప్రపంచవ్యాప్తంగా ఉన్న వలసదారుల్లో అత్యధికం భారతీయులే అని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. 2024 నాటికి వరల్డ్‌వైడ్‌గా 1.85 కోట్ల మంది ప్రవాస భారతీయులు ఉన్నట్టు, ఇది

వివరాలు 2లో..

## అండమాన్ నికోబార్ దీవుల్లో ఈడీ సోదాలు... ఇదే తొలిసారి!




- అండమాన్ నికోబార్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లో భారీ రుణ మోసం!
- కాంగ్రెస్ మాజీ ఎంపీ కుల్దీప్ రాయ్ శర్మ పాత్రపై ఆరోపణలు
- 9 చోట్ల ఈడీ సోదాలు

హైదరాబాద్ పెన్ పవర్:అండమాన్ నికోబార్ దీవులలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తొలిసారిగా భారీ సోదాలు నిర్వహించింది. అండమాన్ నికోబార్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (ఏఎన్ఎస్ సీబీ)లో జరిగిన భారీ రుణ మోసానికి సంబంధించి ఈ దాడులు జరిగాయి. ఈ కుంభకోణంలో కాంగ్రెస్ మాజీ ఎంపీ కుల్దీప్ రాయ్ శర్మ పాత్ర ఉన్నట్లు ఆరోపణలున్నాయి. పోర్ట్ బ్లెయిర్‌తో పాటు మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది.

వివరాలు 2లో..

## భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా సంబంధం లేదు

- ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ట్రంప్ స్పందన
- భారత్, రష్యా వారి ఆర్థిక వ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయన్న ట్రంప్
- దిమిత్రీ ఇంకా అధ్యక్షుడ్నని అనుకుంటున్నారని ఆగ్రహం



హైదరాబాద్ పెన్ పవర్:భారత్‌తో రష్యా ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు అభ్యంతరం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఆ దేశాలు వారి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చుకుంటున్నా యని ఆయన వ్యాఖ్యానించారు.

వివరాలు 2లో..

## తమిళనాడులో ఎన్డీయేకు పన్నీర్ సెల్వం షాక్!

- ఎన్డీయే నుంచి వైదొలిగిన మాజీ ముఖ్యమంత్రి
- ఎన్డీయే నుంచి వైదొలిగినట్లు ప్రకటించిన మాజీ మంత్రి రామచంద్రన్
- మార్నింగ్ వాక్‌లో స్టాలిన్‌తో ముచ్చటించిన తర్వాత ప్రకటన!



హైదరాబాద్ పెన్ పవర్:తమిళనాడు రాజకీయాల్లో ఎన్డీయేకు ఎదురుదెబ్బ తగిలింది. మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఎన్డీయే నుంచి వైదొలిగారు. ఈ మేరకు మాజీ మంత్రి, పన్నీర్ సెల్వంకు నమ్మినబంటు అయిన రామచంద్రన్ ప్రకటించారు. ఎన్డీయే నుంచి బయటకు వస్తున్నట్లు రామచంద్రన్ ప్రకటిస్తున్న సమయంలో పన్నీర్ సెల్వం

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### పార్టీలోకి ఎంట్రీయే అవకాశం లేదట..

# కేటీఆర్ కీలక నిర్ణయం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వారికి ఇక పార్టీలోకి అనుమతించే ప్రసక్తి లేదని చెబుతున్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలను ఇక మళ్లీ తిరిగి వచ్చినా తీసుకోకూడదని నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ పై తీర్పు వెలువడి మూడు నెలల్లో తేల్చాలని స్పీకర్ ను ఆదేశించడంతో ఉప ఎన్నికలు వస్తాయని నమ్ముతున్నారు. ఉప ఎన్నికలు వచ్చినా, 2028లో జరిగే ఎన్నికల్లోనైనా ఈ పది మంది ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి తీసుకునే అవకాశం లేదని చెబుతున్నారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచిన ఎమ్మెల్యేలు పది మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మొత్తం పది మంది చేరడంతో వారిపై బీఆర్ఎస్ నేతలు హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ మూడు నెల్లలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**పార్టీ మారిన ఎమ్మెల్యేలు...**

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలు పార్టీ మారిన వారిలో ఉన్నారు. అయితే వీరిలో ఏ ఒక్కరికీ టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదే పదే చెబుతున్నారు.

**కొందరు సంకేతాలు పంపడంతో...**

అయితే పది మంది ఎమ్మెల్యేలల్లో కొందరు తిరిగి బీఆర్ఎస్ లోకి రావడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈమేరకు మధ్యవర్తుల ద్వారా సంకేతాలు పంపించారట. బీఆర్ఎస్ లోనే తమకు గెలుపు కానీ, రాజకీయ భవిష్యత్ ఉంటుందని భావించిన పార్టీ నేతలు తిరిగి కారు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అయితే కేసీఆర్ అంగీకరించినా కేటీఆర్ మాత్రం వారి తిరిగి చేరికకు అంగీకరించడం లేదు. మరొకవైపు మొహమాటంగా లేకుండా కేటీఆర్ మొహం మీదనే చెప్పేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీని వదిలి పెట్టి వెళ్లిపోయిన వారిని తిరిగి తీసుకునేది లేదని, ఆ నియోజకవర్గాల్లో కొత్త వారికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు.

# పరిగిలో కాంగ్రెస్ పాదయాత్ర..

- మొదటి పేజీ తరువాయి

శ్రేణులు పాదయాత్రకు తరలివచ్చారు. శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్ ముందుకు సాగారు. పాదయాత్ర పూర్తైన తర్వాత రాత్రి పల్లె నిద్ర చేయనున్నారు. శుక్రవారం (ఆగస్టు 01) ఉదయం శ్రమదానం చేసిన అనంతరం మధ్యాహ్నం పార్టీ నేతలతో భేటీ అవుతారు. అదేరోజు మెదక్ జిల్లా అందోల్ లో సాయంత్రం పాదయాత్ర కొనసాగుతుంది. ఉదయం అక్కడే శ్రమదానం చేసిన తర్వాత.. ఆగస్టు 2న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో, 3న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్?లో, 4న కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పాదయాత్ర చేపట్టనున్నారు. జులై 31 గురువారం నుంచి ఆగస్టు 4 వరకు మొదటి విడత జనహిత పాదయాత్ర ఉంటుంది. ఆగస్టు 4న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్‌లో సమావేశం ఉంటుంది. 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో కార్యక్రమాలు ముగిశాక రెండో విడతగా పాదయాత్ర, శ్రమదానాలు ఆగస్టు 8 నుంచి యథావిధిగా కొనసాగుతాయని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు.

## శ్రీవారి ఆలయం ముందు రీల్స్ చేస్తే కఠిన చర్యలు... టీటీడీ వార్నింగ్

తిరుమల శ్రీవారి ఆలయం ముందు రీల్స్ చిత్రీకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) హెచ్చరించింది. ఆలయ పవిత్రతను, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇటీవల కొందరు ఆలయం వద్ద, పరిసర ప్రాంతాల్లో రీల్స్ చిత్రీకరిస్తున్నారని టీటీడీ దృష్టికి వచ్చింది. టీటీడీ అధికారులు ఈ చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో

ఇలాంటి చర్యలు భక్తి వాతావరణానికి విఘాతం కలిగిస్తాయని, భక్తులకు అసౌకర్యం కలిగిస్తాయని వారు పేర్కొన్నారు. ఎవరైనా శ్రీవారి ఆలయం లేదా ఇతర టీటీడీ ఆలయాల వద్ద రీల్స్, వెకిలి చేష్టలతో వీడియోలు వీడియోలు, షార్ట్స్ చిత్రీకరించినట్లు తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని టీటీడీ స్పష్టం చేసింది. భక్తులంతా ఆలయ నియమాలను పాటించి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

## సిగాచీ పరిశ్రమ పేలుడు..
## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై కె. బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. సిగాచీ యాజమాన్యం సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే పేలుడు సంభవించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో 54 మంది మృతి చెందగా, 28 మంది గాయపడ్డారని, మరో 8 మంది ఆచూకీ లభ్యం కావడం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. మృతుల ఆచూకీ లేని కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇప్పటివరకు చెల్లించలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతేకాకుండా పరిశ్రమ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పేలుడుకు గల కారణాలను అన్వేషించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను

బహిర్గతం చేయాలని కోరారు. భానూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసును సిట్ ద్వారా దర్యాప్తు చేయించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని పరిశ్రమలలో భద్రతా చర్యలు పటిష్ఠంగా ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు, మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరానంటే?:
## సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

- మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తెల్లం వెంకట్రావు స్పందిస్తూ, భద్రాచలం అభివృద్ధి కోసమే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని వెల్లడించారు. నియోజకవర్గంలో తనకు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ ఉప ఎన్నికలు వచ్చినా తిరిగి గెలుస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతుతోనే తాను గతంలోనూ

నెగ్గానని అన్నారు. తాను చివరి వరకు ప్రజాసేవకే అంకితమవుతానని అన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించారని ఆయన అన్నారు.

# ప్రపంచంలో అత్యధిక వలసదారులు భారత్ నుంచే

- మొదటి పేజీ తరువాయి

ప్రపంచ వలసదారుల్లో 6 శాతం అని పేర్కొంది. ఇక, ప్రపంచవ్యాప్తంగా 30.4 కోట్ల మంది అంతర్జాతీయ వలసదారులు ఉన్నారని తెలిపింది. 2020లో ఈ సంఖ్య 27.5 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. అంతర్జాతీయ వలసల్లో 1.85 కోట్ల మంది ప్రవాసులతో భారత్ అగ్రస్థానంలో ఉంటే.. ఆ తర్వాత చైనా (1.17 కోట్లు), మెక్సికో (1.16 కోట్లు), ఉక్రెయిన్ (98 లక్షలు), రష్యా (91 లక్షలు) ఉన్నాయి.

**అత్యధిక భారతీయ డయాస్పోరా ఉన్న దేశాలు**

ఒకప్పుడు సౌదీ అరేబియా, పాకిస్థాన్ దేశాలకే పరిమితమైన భారతీయ వలస సముదాయం ఇప్పుడు పశ్చిమ దేశాలకు బదిలీ అయింది. పశ్చిమాసియాలోని ఇండియన్ డయాస్పోరాను తీసుకుంటే యూఏఈలోని మొత్తం జనాభాలో 40 శాతం భారతీయ వలసదారులే ఉన్నారు. ఇక, అమెరికాలో ఇండో అమెరికన్లు రెండో అతిపెద్ద ఆసియన్ గ్రూప్‌గా ఉన్నారు. మొదటి స్థానంలో చైనీస్ అమెరికన్లు ఉన్నారు. యూఏఈలో 32.5 లక్షల మంది భారతీయులు ఉంటే.. అమెరికాలో 31.7లక్షలు, సౌదీ అరేబియాలో 19.5 లక్షలు, కెనడాలో 10.2 లక్షల మంది ఉన్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి డేటా ప్రకారం, పెద్ద సంఖ్యలో భారతీయ వలసదారులకు ఆతిథ్యం ఇస్తున్న ఇతర దేశాలలో ఆస్ట్రేలియా, కువైట్, ఒమన్, పాకిస్థాన్, ఖతార్, బహ్రెయిన్, మలేషియా, యూకే ఉన్నాయి.

## భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా సంబంధం లేదు

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ఆయన మరోసారి స్పందించారు. భారత్ అత్యధిక సుంకాలు విధిస్తోందని, అందుకే న్యూఢిల్లీతో తాము చాలా తక్కువగా వ్యాపారం చేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రష్యా, అమెరికా కలిసి ఎలాంటి వ్యాపారాలు చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు. భారత్ దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురును కొనుగోలు చేయడమే ఇందుకు కారణమని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్‌పై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతోందని దిమిత్రి అంటున్నారని, బహుశా తనే ఇంకా అధ్యక్షుడిగా ఉన్నానని భావిస్తున్నాడేమోనని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# తమిళనాడులో ఎన్డీయేకు పన్నీర్ సెల్వం షాక్!

- మొదటి పేజీ తరువాయి

కూడా అక్కడే ఉన్నారు. అంతకుముందు, ఉదయపు నడక సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. వీరి మధ్య తమిళ రాజకీయ అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎన్డీయే నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం. 2026లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో పన్నీర్క సెల్వం రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తారని రామచంద్రన్ తెలిపారు. పొత్తుల గురించి ఇప్పుడే ఏమీ చెప్పలేమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు సమీపించిన సమయంలో పొత్తుల గురించి మాట్లాడుతామని ఆయన తెలిపారు. సినీ

నటుడు విజయ్ స్థాపించిన తమిళ వెట్రి కళగ (టీవీకే) పార్టీతో పన్నీరుసెల్వం కలిసే అవకాశాలు ఉన్నట్లు తమిళ మీడియాలో ప్రచారం సాగుతోంది. పొత్తుల గురించి విలేకరులు పన్నీరుసెల్వంను ప్రశ్నించగా, కాలమే సమాధానం చెబుతుందని ఆయన అన్నారు.

## మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు

- మొదటి పేజీ తరువాయి

నిర్ణయం తీసుకోవాలని చెప్పగా.. స్పీకర్.. తనను ఆదేశించే అధికారం హైకోర్టుకు లేదు అన్నారు. దాంతో విషయం సుప్రీంకోర్టుకు చేరింది. ఇప్పుడు సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. తాము స్వయంగా వేటు వెయ్యలేమన్న సుప్రీంకోర్టు.. దీనిపై మూడు నెలల్లో స్పీకరే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

## జగన్ పర్యటనలో తొక్కిసలాట..
## కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలు

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా మెయిన్ రోడ్డుపైకి చేరుకున్నారు. పోలీసులు బారికేడ్లు పెట్టినా, ప్రయోజనం లేకపోయింది. వైసీపీ కార్యకర్తలు అలాగే ముందుకు తోసుకురావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనపై ఏపీ హోంమంత్రి అనిత్ ఇప్పటికే ఆరా తీశారు. శాంతిభద్రతలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## అండమాన్ నికోబార్ దీవుల్లో ఈడీ సోదాలు... ఇదే తొలిసారి!

- మొదటి పేజీ తరువాయి

ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద ఈ దాడులు జరిగాయి. ఈ సోదాల్లో భాగంగా బ్యాంక్ రుణ మంజూరులో పెద్ద ఎత్తున అక్రమాలకు సంబంధించిన కీలక పత్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈడీ సేకరించిన ఆధారాల ప్రకారం, బ్యాంక్ నిబంధనలను ఉల్లంఘించి అనేక షెల్ కంపెనీలకు మరియు సంస్థలకు రుణాలు మంజూరు చేయబడ్డాయి. కుల్దీప్ రాయ్ శర్మ ప్రయోజనం కోసం సుమారు 15 సంస్థలను సృష్టించి, ఏఎన్ఎస్ సీ బ్యాంక్ నుంచి రూ. 200 కోట్లకు పైగా రుణాలు మోసపూరితంగా పొందారని ఈడీ ఆరోపించింది. ఈ రుణాల్లో గణనీయమైన మొత్తాన్ని నగదు రూపంలో విత్‌డ్రా చేసి, కుల్దీప్ రాయ్ శర్మతో సహా లబ్ధిదారులకు చెల్లించినట్లు తేలింది. కుల్దీప్ రాయ్ శర్మ అండమాన్ నికోబార్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్-ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. అండమాన్ నికోబార్ పోలీసులు క్రైమ్ అండ్ ఎకనామిక్ అఫెన్సెస్ విభాగం నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ కేసుపై దర్యాప్తు ప్రారంభించింది. ఈ దర్యాప్తులో అనేక ప్రైవేట్ వ్యక్తులు మరియు బ్యాంక్ అధికారులు ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. ఈ దాడులు అండమాన్ నికోబార్ దీవులలో ఈడీ జరిపిన మొట్టమొదటి ఆపరేషన్ కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సోదాలతో రుణ మోసం కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## సింగపూర్ పర్యటన గ్రాండ్ సక్సెస్ అయింది: మంత్రి నారా లోకేశ్

సింగపూర్ పర్యటన అనంతరం రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం నాడు రాష్ట్ర సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ తమ సింగపూర్ పర్యటన అత్యంత విజయవంతమైందని ప్రకటించారు. మొత్తం రూ.45 వేల కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ ప్రత్యేక పర్యటన జరిగిందని లోకేశ్ వివరించారు. ఈ పర్యటనలో తమ విధానం గురించి మాట్లాడుతూ, "మేము ఎంవోయూలు కుదుర్చుకోవడం లేదు. ఒప్పందాల్ని నేరుగా అమలు చేసే దశకు తీసుకొస్తున్నాం" అని స్పష్టం చేశారు. పెట్టుబడుల కోసం ఆర్సెలర్ మిట్టల్ కంపెనీని జూమ్‌కాల్ ద్వారా స్వయంగా ఆహ్వానించామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్లను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. "2019 నుంచి 2024 మధ్య జగన్ పాలనలో ఏపీ బ్రాండ్ పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి ఉంది. అమరావతిని కలిసి అభివృద్ధి చేద్దామని సింగపూర్ ప్రభుత్వమే ముందుకు వచ్చింది. కానీ, అప్పటి ప్రభుత్వం సింగపూర్‌తో ఉన్న ఒప్పందాల్ని నిర్లక్ష్యంగా రద్దు చేసింది. పారదర్శకతకు పేరుగాంచిన దేశమైన సింగపూర్‌పై అవినీతి ఆరోపణలు మోపారు. అమర్‌రాజా, లులు వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్ళగొట్టారు" అని లోకేశ్ గత ప్రభుత్వ తీరును ఎండగట్టారు. "అయినా ఏపీకి అదృష్టంగా చంద్రబాబు గారు ఉన్నారు. కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై ఎలాగో... ఏపీలో ఐటీ రంగ అభివృద్ధికి విశాఖపట్నంను కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకున్నాం" అని ఆయన పునరుద్ఘాటించారు. టీసీఎస్‌కు భూ కేటాయింపులపై విలేకరులు అడిగిన ప్రశ్నకు లోకేశ్ స్పందిస్తూ, "టీసీఎస్‌కు ఎకరానికి కేవలం రూ.99 పైసలకే భూమిని కేటాయించాం. ఏ రాష్ట్రం చేయనంతగా మేము ఈ నిర్ణయం తీసుకున్నాం. వైసీపీ నేతలు దీనిపై కోర్టుకెళ్లారు. ఇదే ధరకు మా సొంత కంపెనీ అయిన హెరిటేజ్‌కైనా ఇవ్వలేదు. ఉద్యోగాలు వస్తాయని భావించి టీసీఎస్‌కు ఇచ్చాం. ఇందులో తప్పేం ఉంది?" అని ప్రశ్నించారు.

# పవన్ కళ్యాణ్ ఆలోచన ఫలితంగా మారుతున్న అల్లూరి జిల్లా రూపురేఖలు






- గంగులయ్య నాయకత్వం లో జనసేన పార్టీ మరింత పటిష్టం
- అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 31:** జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత అల్లూరి సీతారామరాజు జిల్లాను రెండు సార్లు పర్యటించారని, ఇప్పటివరకు అలా పర్యటించిన ఏకైక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాత్రమేనని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. గురువారం అనకాపల్లిలో ఎమ్మెల్సీ నాగబాబు సారథ్యంలో జరిగిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు."ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం కావడం నిజంగా అదృష్టకరం" అని అన్నారు. ఆయన పరిపాలన వల్ల అల్లూరి జిల్లాలో పలు సమస్యలు పరిష్కార మార్గం పడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా గూడెం కొత్త వీధి మండలంలోని చీడి గొంది గ్రామం పూర్తిగా రహదారి లేని గ్రామమని, ఇప్పుడది మంచి రహదారితో మెరుగైన వసతులు పొందిందని చెప్పారు. "ఆ గ్రామ ప్రజలు పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు" అని వివరించారు.జిల్లాలో పార్టీ బలోపేతానికి పాడేరు నియోజకవర్గంలో గ్రామ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానికంగా పార్టీ పరిస్థితి బలంగా ఉందని, ఈ దిశగా ఇన్చార్జ్ ఆధ్వర్యంలో జరుగుతున్న కృషిని కొనియాడారు.పార్టీ బలోపేతానికి ఇంచార్జి గంగులయ్య యొక్క కృషి మరువలేనిదని, ఆయన లేకపోతే పాడేరు ప్రాంతంలో జనసేన బలహీనపడేదని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థాయిలో పోటీకి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు."మీ సారథ్యంలో మాకు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి" అంటూ ఎమ్మెల్సీ నాగబాబును కోరారు. పాడేరు నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జికేవిని మండలం నుండి జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం బాలు, కొయ్యం ఇమ్మానియేల్,పోత్తూరు విష్ణుమూర్తి, చింతపల్లి మండలం నుండి సుర్ల వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి:

# లైన్మెన్ పూజారి నారాయణమూర్తి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 31:**ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచితంగా సౌర విద్యుత్‌ను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రింతాడ గ్రామంలోని గృహ విద్యుత్ కనెక్షన్ కలిగిన స్లాబ్ ఇళ్లను కలిగి ఉన్న ఎస్టీ కుటుంబాల వద్దకు వెళ్లి లైన్మెన్ పూజారి నారాయణమూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇళ్ల పైభాగంలో సౌర విద్యుత్ పలకల ఏర్పాటుకు లబ్ధిదారుల నుంచి అంగీకార పత్రాలు స్వీకరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ఇంటి విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవడానికి వినియోగించుకోవాలని, స్వయంపూర్ణత సాధించాలనే సూచనలు లైన్మెన్ పూజారి నారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో రింతాడ ఉపసర్పంచ్ శ్రీ సోమేశ్ కుమార్, సహాయక లైన్మెన్లు నాగేశ్వరరావు, దాసు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను గృహ విద్యుత్ కనెక్షన్ కలిగిన ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# బ్యాంకుల భద్రతపై సమీక్ష సమావేశంనేర నివారణే ప్రథమ లక్ష్యం

- అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 31:** జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో పకడ్బందీ భద్రతను ఏర్పాటు చేసుకోవాలని, నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకుల భద్రతా ప్రమాణాలపై ఈ సమీక్షలో అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న బ్యాంకింగ్ నేరాల ఉదాహరణలు చూపిస్తూ, వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రతి బ్యాంకులో సీసీ కెమెరాలు, అలారంలు, సెక్యూరిటీ గార్డులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో బ్యాంకులకు వెంటనే అలర్టు అందేలా సాంకేతిక భద్రత వ్యవస్థలు అభివృద్ధి చేయాలన్నారు.సైబర్ నేరాల పెరుగుతున్న దృష్ట్యా ఖాతాదారులను అప్రమత్తం చేయడం చాలా అవసరమని ఎస్పీ స్పష్టంచేశారు. ముఖ్యంగా పెద్ద మొత్తంలో లావాదేవీలు జరిపే ఖాతాదారులకు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధార, వేలిముద్ర ఆధారిత మినీ ఏటీఎంలలో జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించాలని, అలాగే ఓటీపీ మోసాలు, ఎపికె ఫైల్ మోసాలు, డిజిటల్ మోసాలు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలపై ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని బ్యాంకు అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దర్,అడిషనల్ ఎస్పీ కే. ధీరజ్, ఇతర పోలీసు అధికారులు మరియు బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

# 1వ జోన్ లో బహిరంగ వేలం .

**పబిమిలి, పెన్ పవర్, జూలై 31 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 1వ జోన్ పరిధిలోని కొత్తగా నిర్మించిన వాణిజ్య సముదా యమునందలి గల 3 షాపు రూములకు ఆగష్టు 06 ఉదయం 11 గంటలకు 1వ జోన్ (భీమిలి) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వ హించబడునని జోనల్ కమిషనర్ ఇప్పినా యుడు గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.మహా విశాఖ నగర పాలక సంస్థ, భీమిలి, జోన్-1 పరిధిలోని వార్డు నెం.1, సంతపేట సచివాలయం లో కొత్తగా నిర్మించిన వాణిజ్య సముదాయమునందలి గల 3 షాపు రూము లకు తేది 06.08.2025 (బుధవారం) ఉదయం 11.00 లకు 1వ జోనల్ కార్యాలయ ము, భీమిలి నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. వార్డు నెం.01 సంతపేట సచివాలయం లో కొత్తగా నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాపు రూము నెం.2(ఎస్.సి), 4,5(జనరల్) లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 1వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలం పాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురా వాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవ లసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-1, భీమిలి కార్యాలయము పని దినము లలో పర్యవేక్షకు లను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# 5 వ జోన్ లో బహిరంగ వేలం .

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూలై 31 :**మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలోని పలు దుకాణాలు, కళ్యాణ మండపా లు, రోడ్ సైడ్ మార్కెట్లకు ఆగష్టు 28 ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానాపురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించ బడునని జోనల్ కమిషనర్ బి.రాము గురువా రం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది 28.08.2025 (గురువారం) ఉదయం 11.00 లకు 5వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహి రంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 8,22,23,24,46, 47,48,51, 52,55,56,57,58, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 1,2,3 మరియు ములగాడ షాపింగ్ కాంప్లెక్సు లో దుకాణము నెం.03 మరియు సుబ్బలక్ష్మి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.02 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు వార్డు నెం 51 లోని మాధవ స్వామి కళ్యాణ మండపం నకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, మార్కెట్లలో గుల్లలపాలెం దుకాణము, రోడ్ పక్కన మార్కెట్లకు (హాకర్ మండలం) ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు.కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# జీవో నెంబర్ 3 రద్దు తో గిరిజన యువతలో నిరాశ

**నాగబాబు దృష్టికి తీసుకువెళ్లిన డాక్టర్ వంపూరు గంగులయ్య**




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 31:**జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రూరల్ జిల్లాల సమావేశాల శ్రేణిలో భాగంగా గురువారం అనకాపల్లి జిల్లా సత్య గ్రాండ్ మీటింగ్ హాల్‌లో విశాఖపట్నం రూరల్ నియోజకవర్గాల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సమావేశంలో పార్టీ నిర్మాణం, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు, మిత్రపక్షాలతో సమన్వయం, ఇటీవల కేటాయించిన నామినేటెడ్ పదవులపై కార్యకర్తల అభిప్రాయాలను విన్న నాగబాబు, వారికి అవసరమైన అవగాహన కల్పిస్తూ భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గం నుంచి జనసేన ఇంచార్జి డాక్టర్ గంగులయ్య మాట్లాడుతూ, "గతంలో గిరిజన ప్రాంతాలలో ఉద్యోగాలకు జీవో నం. 3 అమలులో ఉండేది. అయితే ప్రస్తుతం ఆ జీవో లేకపోవడం వల్ల అక్కడి యువత తీవ్ర నిరాశలో ఉన్నారు," అని పేర్కొన్నారు. ఈ అంశంపై పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వివరణ ఇచ్చామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి సమస్యకు పరిష్కార మార్గాలు సూచించేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ గంగులయ్య కోరారు.అంతకుముందు డాక్టర్ గంగులయ్య ఎమ్మెల్సీ నాగబాబుకి దుశ్శలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో పాడేరు నియోజకవర్గం నుంచి కొయ్యూరు, గూడెం, చింతపల్లి, జి.మాడుగుల తదితర ప్రాంతాల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ మండల నూతన కమిటీ సమావేశం విజయవంతం





- పార్టీలో అంకితభావంతో పని చేస్తే భవిష్యత్తులో సముచిత స్థానం లభిస్తుంది
- వైసీపీ మండల అధ్యక్షుడు గిరిప్రసాద్,ఎంపీపీ బోయిన కుమారి

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 31:**వైఎస్సార్సీపీ పార్టీ మండల స్థాయి నూతన కమిటీకి పరిచయం కల్పించే కార్యక్రమం గురువారం గూడెం కొత్త వీధి మండల కేంద్రంలోని కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పార్టీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, మండల పరిషత్ అధ్యక్షురాలు బోయిన కుమారి హర్షం వ్యక్తం చేశారు.సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, పార్టీ కార్యక్రమాలలో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే, ప్రతిభ గల వారికి పార్టీ ఖచ్చితంగా సరైన సమయంలో సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ 2029లో మన నాయకుడు జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్నదే మన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంఎంపీపీ లోతా దేముడు, జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, లక్కవరపేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, ధారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు, లక్కవరపేట ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, రీమల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులు పీల బుజ్జి బాబు, చంటిబాబు, చందర్ రావు, మండల యువత అధ్యక్షులు కొర్ర బాబి, కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండా, కమిటీని అభినందించిన ప్రతి ఒక్కరికి గిరిప్రసాద్ గారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం..!

- అరుకు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమ్మెడ వెంకట పూర్ణిమ. మరియు మండల అధ్యక్షులు పాంగి అనిల్.







**పెన్ పవర్ హుకుంపేట జూలై 31** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు హుకుంపేట మండల పరిధిలో తీగల వలస మట్టు జోరు తడిగిరి గ్రామపంచాయతీలలో బాబు సూరిటీ -మోసం గ్యారంటీ కార్యక్రమం తో పాటు గ్రామపంచాయతీ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపిటిసి పాంగి నాగరాజు, హుకుంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాకారి వెంకట్రావు, అరకు నియోజకవర్గం మహిళ విభాగమ అధ్యక్షురాలు హుకుంపేట సర్పంచ్ సమిడ. వెంకట పూర్ణిమ, తడిగిరి ఎంపీటీసీ భీమలింగేష్, సర్పంచ్ సాంబా, మాజీ జెడ్పిటిసి కొర్ర.కాసులమ్మ కొంతిలి సర్పంచ్ రేగం రమేష్ సూకూరు ఎంపీటీసీ శ్రీమతి సింహాచలం ,మాజీ జిల్లా అగ్రికల్చర్ అడ్వైజర్ విశ్వస్ నాయకులు చెప్పాలి మహేష్ వండాలి. నాగేష్ గండేరి శ్రీను, మత్యలింగం, మండల ఉపాధ్యక్షులు చినేష్ గ్రామపంచాయతీ కమిటీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ వేర్ ఉద్యోగిని అరెస్ట్ చేసిన గోపాలపట్నం పోలీసులు

**సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బాధితురాలని బెదిరింపులు**



**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 31 :** విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, డీసీపీ-2 మేరీ ప్రసాంతి మరియు ఏసీపీ వెస్ట్ ప్రుద్వీతేజ ప్రత్యేక ఆదేశాలతో గోపాలపట్నం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వి ప్రభాకర్ ఇచ్చిన వివరాల ప్రకారం ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిచ్చిన ఫిర్యాదు ఆధారంగా నిందితుడిని అరెస్ట్ చేశారు. అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, జోగంపేట గ్రామంకి చెందిన నిందితుడు సరమండ శ్రీనుననే నిందితుడు ప్రేమ పేరుతో బాధితురాలితో పరిచయం ఏర్పరచుకుని, వారిద్దరి మధ్య ఏర్పడిన సన్నిహిత సంబంధాలను ఆసరాగా చేసుకుని, ఫోటోలు మరియు వీడియోలు చిత్రీకరించాడు. అనంతరం వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించి, డబ్బును డిమాండ్ చేసినట్లు వెల్లడైంది. భయంతో బాధితురాలు కొంత మొత్తంలో డబ్బును చెల్లించిన విషయం విచారణలో తెలిసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా, గౌరవనీయ న్యాయస్థానం అతడిని 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. ఇలాంటి మోసాలకు యువత, ముఖ్యంగా యువతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రేమ పేరుతో మాయచేసే వ్యక్తులపై నమ్మకంతో వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు పంచుకోవడం చాలా ప్రమాదకరమని పోలీస్ శాఖ ప్రజలకు హెచ్చరిస్తోంది. నిందితుడు ఒక అలవాటుపడ్డ నేరస్థుడిగా ఉండి, ఇదే తరహాలో మరొక యువతిని మోసం చేసిన కేసు విశాఖపట్నం 2 టౌన్ పోలీస్ స్టేషన్లో కూడా నమోదు అయిన విషయాన్ని తెలియజేశారు.

# పత్రికా ప్రతినిధులు కొందరు సాసిస్తారు జోన్ 2 టౌన్ ప్లానింగ్ అధికారులు పాటిస్తారు










- అక్రమ నిర్మాణదారులకు అండగా కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం వారే,, వార్తాపత్రికలలో రాకుండా చూసుకుంటాం
- జోన్ 2 టౌన్ ప్లానింగ్ కథ వేరు
- భవననిర్మాణాలు చేపట్టాలంటే ప్రజాప్రతినిధులను అవసరం లేదు.వారి ప్రసన్నం చాలు
- 9 నుండి 13 వార్డుల అక్రమ అనధికార నిర్మాణదారులు వారినే సంప్రదిస్తారు అధికారుల"పన్నులు"కూడాఅందులోనే !





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 31**: జీవీఎంసీ జోన్ 2 కమిషనర్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులను కొందరు పత్రికా ప్రతినిధులు వారికి అనుకూలంగా మలుచుకుని అక్రమ అనధికార నిర్మాణదారులకు కొమ్ముకాస్తూ నిర్మాణదారులకు ధైర్యాన్నిస్తూ అన్ని తామే చూసుకుంటా మంటూ వారికి భరోసానిస్తూ అధికారులను కూడా శాసించే స్థాయికి వీరు వెళ్లారంటే నిర్మాణదారులకు వీరిచ్చే బరోసా ఎలాంటిదో మీకు అర్థమయ్యే ఉంటుంది.

వివరాల్లోకివెళ్ళితే జీవీఎంసీజోన్ 2 పరిధిలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణాదారులు వీరిని సంప్రదిస్తే చాలు అన్ని వారే చూసుకుంటారంటూ నిర్మాణదారుల భయంతో కూడిన నమ్మకం.

ఒకప్పుడు నిర్మాణదారులు నిర్మాణాలు చేపట్టాలంటే జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను సంప్రదించడం ప్లాన్ మతులు కోరడం అవసరం మేరకు ప్రజాప్రతినిధులను సంప్రదించడం జరిగేవి. ఇప్పుడు కథ మారింది నిర్మాణం చేపట్టాలంటే కొందరు పత్రికా ప్రతినిధులను సంప్రదిస్తే చాలు అన్ని వారే చేసుకుంటారు అనేది నడుస్తున్న ట్రెండ్. వాటిలో గతంలో జరిగినవి కాకుండా ప్రస్తుతం నిర్మాణ దశలో 9 వ వార్డు సచివాలయం 30,10 వ వార్డు సచివాలయం 25, వివేకనంద నగర్ లో నిర్మాణం. 11 వ వార్డు సచివాలయం 18, బాలాజీ నగర్ లో నిర్మిస్తున్న నిర్మాణం,అనేక నిర్మాణాలు వీరి కనుసన్నలలోనే టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసే జరుగుతున్నాయి.

ఈ నిర్మాణాలపై కొందరు పత్రికలలో వార్తలు ప్రచురించినా అధికారులకు అన్నీ తెలుసు కాబట్టి చర్యలు తీసుకునే సమయంలో తూతూ మంత్రంగా చర్యలు చేపట్టడం పునర్నిర్మాణానికి అనుకూలంగా ఉండే విధంగా నిర్మాణాలను తొలగించడం పరిపాటిగా మారింది. ఇప్పటికైనా పై అధికారులు ఇట్లాంటి ఇలాంటి వాటిపై చర్యలు చేపట్టి నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్న అధికారులు పై, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులపై చర్యలు చేపట్టాలని. అనధికారికా నిర్మిస్తున్న నిర్మానుదారులపై చర్యలు చేపట్టాలని నిర్మాణ సమయంలో నిర్మాణదారులకు నష్టం వాటిల్లకుండా అధికారులు పర్యవేక్షించి అదనపు అంతస్తు నిర్మాణాలు అనధికార నిర్మాణాలకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# 5 వ రోజు బాబు సూరిటి- మోసం గ్యారంటీ

- 13 వ వార్డు వైసిపిఅధ్యక్షుడు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో 5 వ రోజు కార్యక్రమం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 31:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రీ జగన్మోహన్ రెడ్డి.ఆదేశాల మేరకు,విశాఖ జిల్లా అధ్యక్షులు,తూర్పు సమన్వయకర్త నాయకత్వం లో, జీవీఎంసీ 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలోఆరిలోవ 20,21 బూత్ శివ శంకర్ నగర్ లో బుధవారం బాబు సూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలతో కలిసి గడప గడపకు వెళ్లి కరపత్రాలు ఇచ్చి, కూటమి ప్రభుత్వం చేసిన మోసం ప్రజలకు ఇచ్చిన హామీలను,మోసం చేసి అధికారంలోకి ఎలా వచ్చారో, సూపర్ సిక్స్ హామీలలో ప్రజలను ఏ విధంగా మోసం చేశారు అని ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి తెలియజేశారు కార్యక్రమంలో వనము వరలక్ష్మి.సత్యాల సాగరిక, ఎస్ కె బేగం,దుర్గారావు,ప్రసంగి వాసు,పాండ్రంగి శ్రీను బంగార్రాజు,రాగోలు పోలరావు,అప్పలనాయుడు, వంకర బాబురావు,నాయుడు, సోడిశెట్టి కనకరాజు.లీలా కృష్ణ, సాయి,నాయుడు కొండమ్మ, మేరీ,దేవి, మరియు వైఎస్ఆర్ సిపి వివిధ అనుబంధ సంఘాలు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సుపరిపాలన తొలి అడుగు ప్రచారంలో ఏడాదిలో 80 శాతం హామీలు నెరవేర్చాం



భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి, పెన్ పవర్ జులై 31. :** ఏడాదిలోనే 80 శాతం హామీలు నెరవేర్చడ మనేది ఒక చరిత్రగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారంలో భాగంగా గురువారం భీమిలి మండలం టి. నగరపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఆయన ప్రజలను కలుసుకున్నా రు. నియోజకవర్గానికి కొత్తగా 768 వితంతువు పెన్షన్లు మంజూరయ్యాయని.. ఇదేవిధంగా అర్హత గల ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని చెప్పారు. 2014-19 లో మంత్రిగా, ఎమ్మెల్యేగా రూ. 4,700 కోట్లతో భీమిలిని అభివృద్ధి చేశానని.. ఈసారి కూడా అందుకు ధీటుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నా రు. స్థానిక సమస్యలను పరిష్కరించేలా అన్ని చర్యలు తీసుకుంటానన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్.పి.టి.సి. గాడు వెంకట ప్పడు, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్. రాజు, సరగడ అప్పారా వు, తమ్మిన సూరిబా బు, పొట్నూరి రాము, లక్ష్మణ్, గుడ్డాల ఎల్లయ్య, పోతిన సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, జూలై 31 :** శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు పుష్పాలతో అత్యంత వైభవంగా స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు.

స్వర్ణ పుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అత్యంత వైభవంగా జరిగింది. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# రక్తదానం అన్నింటికన్నా గొప్పది:ఎమ్మెల్యే పల్లా





**గాజువాక: పెన్ పవర్ జూలై 31:**రక్తదానం చేయడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.యువత రక్తదానం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.పాత గాజువాకలో వెంకీ బాయ్స్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ ఫర్నిచర్స్ అధినేత తిరిమిరెడ్డి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డితో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థలు ముందుండాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అనేక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమని అన్నారు.రక్తదాన%శ% చేయడం అనేది మరొకరికి పునర్జన్మనిచ్చినట్టే అవుతుంది అన్నారు.అనంతరం ఎమ్మెల్యేను భారీ గజమాలతో సత్కరించారు.ఎన్టీఆర్,వందే భారత్,అమ్మ బ్లడ్ బ్యాంక్ సంస్థలు యువత నుంచి రక్తాన్ని సేకరించాయి.సుమారు 500 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు . 67వ వార్డు.పల్లా శ్రీనివాస్,. 70,వార్డు టిడిపి అధ్యక్షుడు చట్టి గోపి,బీజేపీ నేత దేనంకొండ కృష్ణంరాజు,70. వార్డ్ కార్పొరేటర్ చందు బుల్లెట్ శీను, వినోద్ బాలు ,చందు గౌడ్ ,చరణ్ యువత. పాల్గొన్నారు

# వృద్ధాప్యంలో తలిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

- అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్






**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 31:** వృద్ధాప్యంలో తలిదండ్రులను సంరక్షించాల్సిన బాధ్యత పిల్లలపైనే ఉందని అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్ అన్నారు. విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తలిదండ్రులు సంపాదించిన ఆస్తులను తీసుకుని వదిలేయడం జీవనాధారం లేకుండా చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు.పట్టణ ప్రాంతాలలో జీవనం లేక పిల్లలు పట్టించుకోక పోవడం వలన యాచన చేస్తున్న దృశ్యాలను పట్టణాల్లో చూస్తున్నామని చెప్పారు. సమాజంలో సీనియర్ సిటిజన్లను కాపాడ వలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వృద్ధులైన తలిదండ్రులు కనీస అవసరాలు భోజన వసతి వైద్య సహాయం అందించే బాధ్యత కన్న పిల్లలపైనే ఉందని స్పష్టం చేసారు. సీనియర్ సిటిజన్ల రక్షణపై అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత మాట్లాడుతూ విద్యా సంస్థల్లో తలిదండ్రులు, వృద్ధుల సంరక్షణపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.విభిన్న ప్రతిభా వంతులు హిజ్రాలు మరియు వయోవృద్దుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కె.కవిత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వృద్ధుల సంరక్షణ పై కళాజాతలతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించా మన్నారు.ప్రధాన మంత్రి వయో వందన యోజన పథకం ప్రయోజనాలను వివరించారు. 70 ఏళ్లు పై బడిన వృద్ధులు ప్రధాన మంత్రి వయో వందన యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధి టి. రవి మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 గురించి వివరించారు. చట్టం యొక్క కీలక నిబంధనలు వివరించారు. తలిదండ్రుల నుండి ఆస్తులు తీసుకుని అనంతరం తలిదండ్రుల పోషణ పట్టించుకోలేదని పిల్లలపై ఫిర్యాదు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుని రూ.5వేల వరకు జరిమానా, మూడు నెలలు జైలు శిక్ష విదిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్బి ఎస్ నంద్, సర్వే సహాయ సంచాలకులు కె. దేవేంద్రుడు, జిల్లా సెరీకల్చర్ అధికారి కె. అప్పారావు,డిఇఓ పి. బ్రహ్మాజీరావు, జిల్లా పరిశ్రమల అధికారి జి.రవిశంకర్, స్వమా పిడి డాక్టర్. విద్యాసాగర్, జిల్లా పంచాయతీ అధికారి కె.పి. చంద్ర శేఖర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ధీనబంధు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 31 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్ఠింపజేశారు. నిత్య కల్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.ం

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సుదర్శన హెూమం





**గాజువాక: పెన్ పవర్, జూలై 31:**జీవీఎంసీ 65వ వార్డు గాజువాక గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు శ్రావణమాసం గురువారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన శ్రీ సుదర్శనుల తిరునక్షత్ర మహెూత్సవ సందర్భంగా ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో సుదర్శన హెూమం అభిషేకం ప్రత్యేక పూజలు వేద పండితులు మంత్రాచోలతో అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూ ధర్మ రక్షణ సమితి అధ్యక్షురాలు కొత్తలంక భువనేశ్వరి శర్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ముఖాన వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయాలలో గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటి అని అన్నారు. స్వామివారికి సుదర్శన హెూమం అభిషేకాలు చేయడం ద్వారా భక్తులకు, గ్రామానికి ఎంతో శుభదాయకమని అన్నారు. వెంకటేశ్వర స్వామి కురిసిన వారికి కోరిన కోర్కెలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు
లాభాల భవాని ప్రసాద్, ఉషారాణి, హిమజ, చిట్టమ్మ, సత్యవతి, నాగమణి, చిన్నమ్మలు, పెంటకోట రాజు, సంతోష్ మరియు భక్తులు పాల్గొన్నారు

## ఉధృతంగా ప్రవహిస్తున్న ఉబ్బెంగుల గెడ్డ - ప్రజల కష్టాలు వర్ణనాతీతం





- గెడ్డ ఉధృతితో పాఠశాలకు వెళ్ళుటకు ఇబ్బంది పడుతున్న మొంజాగూడ విద్యార్థులు.
- అనారోగ్యం పాలైతే ఆసుపత్రికి వెళ్లాలన్న నరకయాతన.
- నిత్యవసర సరుకుల కొరకు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు మండల కేంద్రానికి వెళ్లాలంటే ద్విచక్ర వాహనాలు కావడి చేయాల్సిందే.
- వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని వేడుకోలు.
- ఉబెంగుల, దొరగూడ గ్రామస్తులు వి గురుమూర్తి, వీ నిరీక్షణ వి సుబ్బారావు, సురేష్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 31.**ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. వరద ఉధృతికి గిరిజనులు గెడ్డ దాటలేక నాన్న అవస్థలు పడుతున్నారు. గిరి ప్రజలు మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళలన్నా, నిత్యవసర సరుకులకు వెళ్ళలన్నా ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి గెడ్డ దాటల్సిందే. వరద ఉధృతితో తీవ్ర అవస్థలు పడుతున్నామని, వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా గిరి ప్రజలు. వివరాల్లోకెళితే.. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం మారుమూల లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో గల ఉబ్బెంగుల గెడ్డ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పొంగి ప్రవహిస్తుంది. దీంతో ఉబ్బెంగుల, దొరగూడ గ్రామస్తులతో పాటు మొంజగూడ విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతూ నరకయాతన అనుభవిస్తున్నారు. మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో వెళ్లాలన్న, నిత్యవసర సరుకులు కొరకు వెళ్లాలన్నా గెడ్డ ఈదాల్సిన పరిస్థితి. ద్విచక్ర వాహనాలను కావడి చేసి గెడ్డ దాటిస్తున్నారు. ఆయా గ్రామస్తులకు అనారోగ్యం వస్తే గెడ్డ దాటించడానికి వారు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో బుధవారం ఉబ్బెంగుల, దొరగూడ గ్రామస్తులు వి గురుమూర్తి, వి నిరీక్షణ, బి సుబ్బారావు, లక్ష్మణ్, సురేష్ లు పాత్రికేయులతో మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న తమ గ్రామంలో వంతెన నిర్మాణం చేపట్టలేదని, వర్షాకాలం మొదలైంది అంటే చాలు జల దిగ్బంధంలోనే తమ గ్రామాలు చిక్కుకొని ఉంటున్నాయని అన్నారు. మొంజగూడ గ్రామ విద్యార్థులు గెడ్డ పొంగి ప్రవహిస్తుండడంతో ఉబ్బెంగుల పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు గ్రామాల్లో సుమారు 300 మంది నివసిస్తున్నప్పటికి వంతెన సౌకర్యం లేకపోగా తమ గ్రామ ప్రజలు ఆసుపత్రికి వెళ్లాలన్న, మండల కేంద్రానికి వెళ్లాలన్న అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని గెడ్డలో ఈదుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, తమ గోడు ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేకమార్లు గెడ్డలో మూగ జీవాలు కొట్టుకుపోయాయన్నారు. వాగులు గెడ్డలు పొంగి ప్రవహిస్తుండడంతో జనజీవనం స్తంభించి పోయాయన్నారు. వంతెన



నిర్మాణం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని, తక్షణమే వంతెన నిర్మాణం చేపట్టి రహదారి సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## వివాదాలు లేని ఆక్రమిత ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ






- రీసర్వే ప్రక్రియలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల నిర్ధారణపై ప్రత్యేక దృష్టి
- రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం
- రీసర్వే పనులు సమర్థ వంతంగా పూర్తిచేయాలి
- క్రమబద్ధీకరణకు అర్హులైన వారికి పట్టాలు ఇవ్వండి
- ఆర్.గోవిందరావు, అడిషనల్ డైరెక్టర్ సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జులై 31.** :రెవెన్యూ సంబంధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టాలని సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు సూచించారు. కలెక్టరే ట్‌లో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తో కలిసి అందరికీ ఇండ్లు, రీ సర్వే, ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ, పీజీఆర్ఎస్, ఎస్సీ బర్రియల్ గ్రౌండ్స్ , కుల ధృవీకరణ పత్రాల జారీ తదితర అంశాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం వివిధ శాఖల అధికారులతో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూముల రీసర్వేను వేగవంతం చేసేందుకు గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు, డిప్యూటీ తహశీల్దార్లు మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. అలాగే రీసర్వే ప్రక్రియలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల నిర్ధారణపై ప్రత్యేక దృష్టి సారిం చాలన్నారు. అలాగే 2027 డిసెంబరు నాటికి భూముల రీసర్వే ప్రక్రియ పూర్తికావాలనేది ముఖ్యమంత్రి ఆదేశమని, ఆ లక్ష్యంతో అందరూ పనిచేయాలన్నారు. అలాగే మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థతో వచ్చిన వినతులను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాల న్నారు. సమస్య పరిష్కారం కాకపోతే దానికిగల కారణాలను అర్జీదారునకు క్షుణ్ణంగా వివరిం చాలని కోరారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన సమ స్యల పట్ల అధిక ప్రాధాన్యత కల్పించి పరిష్కారం చేయాలన్నారు.జిల్లాలో ప్రతి పేదవానికి సొంతిల్లు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఇళ్లు లేని వారిని గుర్తించి అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వివిధ శాఖల సమన్వయంతో పేదవారి సొంతిం టి కలను నెరవేర్చాలన్నారు. తహశీల్దార్లు తప్పకుండా లే అవుట్ లను పరిశీలించాలని అన్నారు. ఇప్పటి వరకు ఎటువంటి ఇంటి నిర్మాణం చేపట్టకపోతే వారికి 3 సెంట్లు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా వివాదాలు లేని ఆక్రమిత ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ పై ప్రజలలో ఎక్కువగా అవగా హన కల్పించి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. ఆక్రమిత ప్రభుత్వ భూమిలో ఇల్లు తప్పక నిర్మించి ఉండాలని ఆయన అన్నారు. ఇది ప్రజల సంక్షేమ కార్యక్రమమని, దీనివలన ప్రజల ఆస్తుల విలువ పెరుగుతుందని ఆయన చెప్పారు. కుల ధృవీకరణ పత్రం అందరికీ మంజూరు చేయాలని కోరారు. భూ హక్కు పుస్తకాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పాతది తీసుకొని కొత్తది అందించాలని సూచించారు. ఎస్సీ బర్రియల్ గ్రౌండ్స్ కోసం స్థలాలు పరిశీలిం చి మంజూరు చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ వ్యవస్థ, ప్రజలకు అందిస్తున్న సేవలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎం.జా హ్నవి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వై. సత్యనారాయణ, కెఆర్సిసి డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, ఆర్డీవో అయేషా, ఏ డి సర్వే గోపాల రాజా, ల్యాండ్స్ సెక్షన్ సూపరింటెండెంట్ రత్నం, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ వాసు నాయుడు, కలెక్టరేట్ ఏవో విజయ కుమార్, మండల తహశీల్దార్లు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దూర విద్యా డిగ్రీ, పీజీ కోర్సులకు ప్రవేశాలు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 31:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు లోని ఆంధ్రా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (దూరవిద్యా కేంద్రం) ద్వారా 2025-2026 విద్యా సంవత్సరానికి డిగ్రీ మరియు పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనముచిట్టబ్బాయి ఒక ప్రకటనలో తెలిపారు. దూరవిద్య ద్వారా అందుబాటులో ఉన్న డిగ్రీ కోర్సుల్లో బిఎ, బి.కామ్,బి. ఎస్సి గ్రూపులు ఉన్నాయి. అలాగే పీజీ కోర్సుల్లో ఎంఎ, ఎం.కామ్, ఎం.ఎస్ సి, ఎంసిఎ మరియు ఎంబీఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు పూర్తిగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. ఈ విద్యా సంవత్సరానికి ఆసక్తిగల విద్యార్థినీ విద్యార్థులు వెంటనే ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభించి ప్రవేశం పొందగలరు. దరఖాస్తు చేసుకునే ఆఖరి తేదీ: 15.09.2025.ఇతర వివరాలకు కళాశాల దూర విద్యా కేంద్రాన్ని సంప్రదించవలసిందిగా ప్రిన్సిపల్ సూచించారు. మరింత




సమాచారం కోసం 9441415881 నెంబర్‌కు సంప్రదించవచ్చు.

## ముస్లిం మైనారిటీ మరియు క్రిస్టియన్ నాయకులతో ఆత్మీయ సమావేశం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 31** :విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ముస్లిం మైనారిటీ మరియు క్రిస్టియన్ నాయకులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొ రేషన్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా షేక్ మస్తాక్ అహ్మద్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా ఏ విధంగా అప్లై చేసుకోవాలో విశాఖలో ఉన్న స్థానిక ముస్లిం మైనారిటీ ప్రజలతో చెప్పడం జరిగింది రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునా యుడు మైనార్టీల పక్షపాతి అని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనార్టీలకి చేయూత ఇచ్చే విధంగా. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లోన్లు ఇచ్చే విధంగా ముందుకు వచ్చారని. ప్రజలు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ కుటుంబ ప్రభుత్వం వచ్చి ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సుపరి పాలన తొలి అడుగు కింద వారు మైనారిటీ సోదరులకు ఈ ఏడాది ప్రభుత్వం వచ్చిన దాంట్లో అటు ముస్లిమ్స్ గాని ఇటు క్రిస్టియన్స్ గాని ఏ విధంగా నారా చంద్రబాబు నాయుడు గారు నేతృతంలో ఉన్న ప్రభుత్వం వల్ల అభివృద్ధికి సంక్షేమం కోసం పాటుపడుతుందో వివరించడం జరిగింది రాబోయే రోజుల్లో ముస్లిం గాని క్రిస్టియన్స్ గాని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అబ్దుల్ చిన్న రెహమాన్, రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ మ్మద్ జాఫ్రూపల్లాహ్, రాష్ట్ర మైనారిటీ సెల్ సెక్రెటరీ అబ్దుల్లా అనీఫ్, సలీం, విశాఖ పార్లమెం టరీ మైనారిటీస్ అధ్యక్షులు షేక్ రహమతుల్లా, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, విశాఖ పార్ల మెంటరీ క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్ ఊరుకుంట డేవిడ్ ,కలిశా, మహమ్మద్ ఇలియాజ్, రఫీ, యాసీన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# జగన్ బొట్టు వెనక బీజేపీ నా ?



హైదరాబాద్ పెన్ పవర్: వైసీపీ అధినేత ఇటీవల జరిగిన పార్టీ పీఏసీ సమావేశంలో కొత్త రూపంలో దర్శనం ఇచ్చారు. ఆయన నుదుట సింధూరంతో పార్టీ నాయకులకు కనిపించారు. దాంతో నాయకులు అంతా ఆశ్చర్యానికి గురి అయ్యారు. ఒక పండుగ కాదు, విశేషం అంతకంటే కాదు, కానీ పార్టీ సమావేశాలలో జగన్ ఈ విధంగా బొట్టుతో మెరుస్తూ కనిపించేసరికి అంతా దీని మీదనే చర్చించుకోవడం జరిగింది. ఇంతకీ జగన్ బొట్టు వెనక కథా కమామీషూ ఏమిటి అంటే చాలానే అని అంటున్నారు.

**ఈ మార్పునకు కారణం :**

జగన్ ఓటమి తరువాత చాలానే మారుతున్నారు. అందులో ఆయన మాటలు బాడీ లాంగ్వేజ్ తో పాటు నాయకులతో వ్యవహరిస్తున్న తీరు అన్నీ కూడా భారీ మార్పునకు సూచికలుగానే ఉన్నాయి. మరి బొట్టు సంగతి ఏమిటి అంటే హిందూత్వకు ప్రతీకగా బొట్టు అంతా పెడతారు. జగన్ కూడా హిందూ బొట్టుని తెగ వాడుతున్నారు అంటే మ్యాటరేంటి అని అంతా చర్చించుకుంటున్నారు. ఈ దేశంలో ఒక వైపు బలంగా హిందూత్వ వాదన ఉంది. జనసేన మిత్రపక్షం కావడం వల్ల సనాతన వాదం కూడా జనం ముందుకు వస్తోంది. దీంతో ఏపీ లాంటి చోట్ల హిందూత్వ నినాదాలు వినిపిస్తున్న నేపథ్యం ఉంది.

**జగన్ ఎందుకు ఇలా :**

వాస్తవానికి జగన్ క్రిస్టియన్ మత విశ్వాసకుడు. ఆయన ముత్తాతల కాలం నుంచి ఆ విధంగా క్రిస్టియన్ మతాన్ని విశ్వసిస్తూ అందులోనే కొనసాగుతున్నారు. తండ్రి వైఎస్సార్ మూడు దశాబ్దాలకు పైగా రాజకీయ జీవితంలో ఉన్నారు. ఆయన ఎపుడైనా పండుగ అకేషన్స్ లో ఎవరైనా తెచ్చి పెడితే బొట్టు పెట్టుకునేవారు తప్ప ఆయన నుదుట బొట్టు అంతగా కనిపించేది కాదు. కానీ జగన్ మాత్రం బొట్టుని ఇటీవల కాలంలో విరివిగా వాడుతున్నారు అంటే దాని అర్థమేంటి అన్నదే హాట్ డిస్కషన్ గా ఉంది. జగన్ బొట్టుతోనే పత్రికా సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారు. మీడియాను పలకరిస్తున్నారు. ఒక విధంగా ఆయన అలా కావాలనే హైలెట్ అవుతున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది.

**క్యాడర్ తో సైతం అదే విధంగా :**

అంతే కాదు జగన్ తన పార్టీ క్యాడర్ తో కూడా అదే విధంగా బొట్టుతోనే దర్శనం ఇస్తున్నారు. వారితో మాట్లాడేటప్పుడు సైతం బొట్టుని ఆయన వీడడం లేదు. మరి ఎందుకీ మార్పు అని అంతా ఆలోచిస్తున్నారు. అయితే జగన్ లో మొదటి నుంచి ఇలా ఉందా అంటే లేదు అని అంటున్నారు. 2019 ఎన్నికల ముందు ఆయనకు అంత ఆసక్తిగా ఉన్నట్లు అప్పట్లో కనిపించలేదు అన్న మాట.

**అప్పటి నుంచే రూట్ చేంజ్ :**

ఏపీలో ఒక వైపు లిక్కర్ స్కాం పెద్ద ఎత్తున విచారణ సాగుతోంది. ఆ దూకుడు చూస్తూంటే ఎక్కడికో వెళ్ళి ఎక్కడో టచ్ అయ్యేలా కనిపిస్తోంది. దాంతో బీజేపీ వారి దృష్టిలో పడడానికి లేదా బీజేపీని ఆకట్టుకోవడానికి జగన్ ఈ విధంగా రూట్ మార్చరా అన్న చర్చ అయితే వేడిగా వాడిగా సాగుతోందిట. ఒక విధంగా చూస్తే జగన్ బీజేపీకి దగ్గర అవుతున్నారు అని కూడా ప్రచారం అయితే సాగుతోంది అని అంటున్నారు.

**అంత కాషాయ దర్శకత్వమేనా :**

ఏపీలో వైసీపీకి బీజేపీకి ఏమిటి సంబంధం అంటే బాహాటంగా అయితే ఏమీ లేదు. కానీ ఏపీలో వైరి పక్షంలో వైసీపీ ఉండాలన్నది బీజేపీ పెద్దల వ్యూహంలో భాగం అని అంటున్నారు. ఏకపక్షంగా ఒకే ప్రాంతీయ పార్టీకి రాజకీయం సొంతం అయితే అపుడు ఏపీలో బీజేపీ వ్యూహాలు ఏవీ సాగవని అంటారు. దాంతో వైసీపీని పడిపోకుండా తెర వెనక నుంచి నిలబెట్టే ప్రయత్నం జరుగుతోంది అన్న ప్రచారం అయితే ఉంది. అందులో భాగమేనా జగన్ వెనక కూడా బీజేపీ డైరెక్షన్లు అని కూడా గాసిప్స్ అయితే ఉన్నాయి. అలా చూస్తే జగన్ ఒక విధంగా బీజేపీ డైరెక్షన్లోనే నడుస్తున్నారు అని అంటున్నారు.

**బీజేపీకి దగ్గర దారిగా :**

బీజేపీ దేశంలో బలమైన జాతీయ పార్టీగా ఉంది. ఇప్పట్లో ఆ పార్టీని కొట్టే మరో పార్టీ లేదు. ఏపీలో చూస్తే అధికార మార్పిడి వెనక కూడా బీజేపీ వ్యూహాలు ఉన్నాయని అంటారు. దాంతో జగన్ కూడా బీజేపీకి దగ్గర కావాలని చూస్తున్నారు అని చెబుతున్నారు. బీజేపీని ఆకట్టుకోవాలంటే బొట్టు అవసరం చాలానే ఉందిట. అందుకే జగన్ నుదిటిన ఎర్రగా మెరిసే బొట్టు అని అంటున్నారు. అంటే ఈ మెరుపుల వెనక ఎర్రటి వ్యూహాలేవో ఉన్నాయన్న మాట. చూడాలి మరి ఈ బొట్టు ఏ మంత్రం చేస్తుందో ఏ విధంగా వైసీపీని ముందుకు తీసుకుని వెళ్తుందో.

# ధర్మస్థల కేసులో బిగ్ బ్రేక్ త్రూ ... ఆరో సైట్ లో అస్థిపంజర అవశేషాలు!



హైదరాబాద్ పెన్ పవర్: కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం 'ధర్మస్థల'లో 1998 – 2014 మధ్య మహిళలు, మైనర్ల మృతదేహాలను ఖననం చేసి దహనం చేశారని.. వారిలో చాలా మంది లైంగిక వేధింపులకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయని.. మాజీ పారిశుధ్య కార్మికుడు చేసిన ఆరోపణలపై సిట్ దర్యాప్తు కొనసాగుతోన్న నేపథ్యంలో.. తాజాగా ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా.. గురువారం కొన్ని అవశేషాలు బయటపడ్డాయి!

అవును... ధర్మస్థలలో అనుమానస్పద మరణాలపై మిస్టరీ కొనసాగుతోన్న వేళ.. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఇందులో భాగంగా... శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలో కొన్ని శవాలను పూడ్చి పెట్టిన మాజీ పారిశుధ్య కార్మికుడు చూపించిన ప్రదేశాల్లో తవ్వకాలు జరుపుతున్న చోట గురువారం కొన్ని అవశేషాలను గుర్తించారు. దీంతో... ఈ కేసులో తొలి ఆధారం బయటపడినట్లయ్యిందని అంటున్నారు. ఒకప్పటి పారిశుధ్య కార్మికుడు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 'సిట్' ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గత సోమవారం నుంచి సిట్ అధికారులు, అతడిని వెంట తీసుకెళ్లి, అతడు చెప్పిన ప్రదేశంలో దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా.. నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలి వైపు ఉన్న ప్రాంతం నుంచి సిట్ అధికారులు తమ పరిశోధన ప్రారంభించారు. ఈ సమయంలో... మృతదేహాలను పూడ్చిపెట్టినట్లుగా మొత్తం 15 చోట్లను సదరు పారిశుధ్య కార్మికుడు గుర్తించగా.. ఆ ప్రాంతాల్లో తవ్వకాలు కొనసాగిస్తున్నారు! ఈ క్రమంలోనే అతడు చూపించిన ఆరో ప్రాంతంలో గురువారం మానవ అవశేషాలు బయటపడ్డాయి. దీంతో... ఆ అవశేషాలను ఫోరెన్సిక్ బృందం సేకరించి, తదుపరి పరీక్షల కోసం ల్యాబ్ కు పంపించింది. ఈ నేపథ్యంలో... డాగ్ స్క్వాడ్ ను ఆ ప్రాంతానికి రప్పించారు.

అందుతున్న సమాచారం ప్రకారం... మాజీ పారిశుధ్య కార్మికుడు చూపించిన మొదటి ఎనిమిది (1 నుంచి 8) ప్రదేశాలు నేత్రావతి నది ఒడ్డున ఉండగా.. 9 నుండి 12 ప్రదేశాలు నదికి సమీపంలోని హైవే పక్కన ఉన్నాయని చెబుతున్నారు. ఇక.. 13వ స్థలం నేత్రావతిని ఆజుకురికి కలిపే రహదారిపై ఉండగా... మిగిలిన రెండు ప్రదేశాలు జాతీయ రహదారికి సమీపంలోని కన్యాడి ప్రాంతంలో ఉన్నాయి! కాగా... ఆలయంలో 1998 నుంచి 2014 మధ్య పారిశుధ్య కార్మికుడిగా పనిచేసిన ఒక వ్యక్తి జులై 3న దక్షిణ కన్నడ జిల్లా పోలీసులకు ఓ భయంకరమైన ఫిర్యాదు చేశాడు. ఇందులో భాగంగా... తన 20 ఏళ్ల సర్వీసులో వందలాది శవాలను తానే స్వయంగా ఖననం చేశానని, ఈ శవాల్లో ఎక్కువగా మహిళలు, యువతులతో పాటు మైనర్ బాలికలు ఉన్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. తనకు ఇష్టం లేకపోయినా, బలవంతంగా ఈ పని చేయించారని.. నోరు విప్పితే చంపేస్తామని బెదిరించారని అతడు పోలీసులకు చెప్పాడు. నేత్రావతి నదీ తీరంతో పాటు ఆలయం సమీపంలోని అడవుల్లో ఈ శవాలను ఖననం చేశానని.. మరికొన్ని సందర్భాల్లో శవాలను నదిలోకి విసిరేసినట్లు వెల్లడించాడు. ఈ సందర్భంగా తన ఉద్యోగానికి సంబంధించిన ఆధారాలను పోలీసులకు సమర్పించాడు.దీంతో... ఈ అనుమానాస్పద మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో... సోమవారం నుంచి సిట్ అధికారులు అతడిని వెంట తీసుకెళ్లి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే అవశేషాలు లభ్యమయ్యాయి

# ఏపీ బీజేపీ: వారిద్దరూ లాబీయింగ్ చేసేస్తున్నారు!



హైదరాబాద్ పెన్ పవర్: రాజకీయాల్లో లాబీయింగ్ కొత్తకాదు. నాయకులు తాము కోరుకున్న పదవులు దక్కించుకునేందుకు, కోరు కున్నవి సాధించేందుకు లాబీయింగ్ బాట పట్టడం కొన్ని దశాబ్దాలుగా ఉన్నదే. అయితే.. ఇది అన్ని పార్టీల్లోనూ సాధ్యం కాదు. ప్రాంతీయ పార్టీలకు మాత్రమే సాధ్యమనే వాదన వినిపిస్తుంది. కానీ, ఇప్పుడు ఈ తరహా రాజకీయం.. జాతీయ పార్టీ అయిన.. బీజేపీ వరకు పాకింది. తాము కోరుకున్న పదవులు దక్కించు కునేందుకు కమల నాథులు కూడా కేంద్రం స్థాయిలో లాబీయింగ్ చేసుకుంటున్నారు. పైకి అరెరె.. అలాంటిదేమీ లేదని అంటున్నా.. తెరచాటు రాజకీయం జోరుగా చేసేస్తున్నారు. ఏపీలో మంత్రి వర్గ విస్తరణ లేదా.. ప్రక్షాళన ఉంటుందని తెలియగానే.. బీజేపీ సీనియర్లు.. ఇద్దరు.. ఢిల్లీ స్థాయిలో వ్యూహాత్మక రాజకీయాలకు తెరదీశారు. వీరు వ్యూహాత్మకమని చెబుతున్నా.. పొలిటికల్ పరిభాష లో లాబీయింగ్ అనే అంటారు కదా!?. చంద్రబాబు మంత్రి వర్గంలో చోటు కోసం.. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ఎమ్మెల్యే, గతంలోనూ మంత్రి పదవిని అలంకరించిన.. కామినేని శ్రీనివాస్.. పెద్ద ఎత్తున చక్రం తిప్పేస్తున్నారు. ఆయన నియోజకవర్గాన్ని వదిలేసి రెండు వారాలైంది.

హైదరాబాద్‌లో తిష్ఠవేసి.. ఢిల్లీ పెద్దలను ప్రభావితం చేస్తున్నారు. ఈయన వ్యూహం అంతా.. చంద్రబాబు మంత్రి వర్గంలో చోటు కోసమే. ప్రస్తుతం బీజేపీ తరఫున సత్యకుమార్ యాదవ్ ఒక్కరే మంత్రిగా ఉన్నారు. మరో సీటు కోసం బీజేపీ పెద్దలే ఒత్తిడి చేస్తున్నారు. అయితే.. సత్యకుమార్‌తో స్థానిక టీడీపీ నాయకులకు పొసగడం లేదు. ఈయనను తప్పించాలని పెద్ద ఎత్తున డిమాండ్లు ఉన్నాయి. వాస్తవానికి సత్యను తప్పించాలని బీజేపీలోని ఓ వర్గం నాయకులు కూడా కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా వచ్చే సీటు, సత్యను పక్కన పెట్టగా వచ్చే మరోసీటు కలిపి రెండు స్థానాలను బీజేపీలోని ఇద్దరు కీలక నాయకులు కోరుకుంటున్నారు. ఒకరు కామినేని కాగా.. మరొకరు.. విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు. అయితే.. రాజుగారికి ఇవ్వద్దని టీడీపీకి చెందిన మరో సీనియర్ నేత.. ప్రయత్నాలు చేస్తున్నారు. – ఆయన ఎమ్మెల్యేగా ఉంటేనే.. మాపై చాడీలు చెబుతున్నారు. రేపు మంత్రి అయితే.. మేం నియోజకవర్గంలో తిరిగే పరిస్థితి ఉండదు. – అని బాహాటంగానే చెబుతూ.. గంట వాయించేస్తున్నారు. మొత్తానికి చంద్రబాబు రెండు సీట్లు ఇస్తే.. అవితమకే దక్కేలా ఈ ఇద్దరు నాయకులు కూడా ఢిల్లీ స్థాయిలో పెద్దల వద్ద లాబీయింగ్ చేస్తున్నారు. వారి ప్రొఫైళ్లను.. ప్రజల కు చేసిన సేవలను కూడా వివరిస్తున్నారు. మరి ఈ లాబీయింగ్ ఏమేరకు పనిచేస్తుందో.. బీజేపీ పెద్దలు ఎవరిని కరుణిస్తారో చూడాలి. ఇదిలావుంటే.. రాష్ట్రంలో సత్య పరిస్థితి ఎలా ఉన్నా.. కేంద్రంలో ఆయనకు మంచి ఆశీస్సులే ఉన్నాయి. కాబట్టి ఆయనను తప్పించే అవకాశం లేదని కూడా ఒక టాక్ నడుస్తోంది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

# ట్రంప్ వ్యాఖ్యలను సమర్థించిన రాహుల్... మోడీని పాములా చుట్టారు!



హైదరాబాద్ పెన్ పవర్: భారత దిగుమతులపై 25% సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మాస్కోతో న్యూఢిల్లీ సంబంధాలపై తీవ్ర విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. రెండు దేశాలను 'చనిపోయిన ఆర్థిక వ్యవస్థలు'గా ఆయన ఎగతాళి చేశారు! రష్యాతో కలిసి భారతదేశం ఏమి చేసినా తనకు డోంట్ కేర్ అని ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ స్పందించారు. అవును... భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ఈ సందర్భంగా ట్రంప్ వ్యాఖ్యలకు మద్దతు ఇచ్చారు. 'చనిపోయిన ఆర్థిక వ్యవస్థ' అని అభివర్ణిస్తూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వాస్తవాలేనని.. ఆ విషయంలో మోడీకి తప్ప అందరికీ తెలుసని అన్నారు.ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ గాంధీ.... 'అవును.. ఆయన చెప్పింది నిజమే.. ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రికి తప్ప ఈ విషయం అందరికీ ఇది తెలుసు.. భారత ఆర్థిక వ్యవస్థ చనిపోయిన ఆర్థిక వ్యవస్థ అని అందరికీ తెలుసు.. ట్రంప్ ఒక వాస్తవాన్ని చెప్పినందుకు నేను సంతోషంగా ఉన్నాను.. భారత ఆర్థిక వ్యవస్థ చనిపోయిన ఆర్థిక వ్యవస్థ అని మొత్తం ప్రపంచానికి తెలుసు" అని అన్నారు. ఇదే సమయంలో... అదానీకి సహాయం చేయడానికి బీజేపీ, భారత ఆర్థిక వ్యవస్థను అంతం చేసిందని.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ కోసమే పనిచేస్తున్నారని.. రాహుల్ గాంధీ ఆరోపించారు. నేడు భారతదేశం ముందు ఉన్న ప్రధాన సమస్య ఏమిటంటే... ప్రభుత్వం మన ఆర్థిక వ్యవస్థ, రక్షణ, విదేశాంగ విధానాన్ని నాశనం చేయడమే అని అన్నారు! ఇదే సమయంలో... ఆపరేషన్ సిందూర్ సమయంలో సడన్ గా సీజ్ ఫైర్ ప్రకటన రావడం, దానికి కారణం తానే అని ట్రంప్ ఇప్పటికే సుమారు 30 నుంచి 32 సార్లు ప్రకటించడంతో పాటు.. 5 జెట్ లు కూలిపోయాయని కూడా అన్నారని.. ఇప్పుడు 25 శాతం సుంకాలను విధిస్తానని చెబుతున్నారని.. అయినప్పటికీ మోడీ ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారని రాహుల్ ప్రశ్నించారు. ఇదే క్రమంలో... ఒకవేళ ట్రంప్ అబద్ధాలు చెబుతుంటే... అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నవి అబద్ధాలని ప్రధాని మోడీ చెప్పాలని.. అలా ఎందుకు చెప్పలేకపోతున్నారని రాహుల్ గాంధీ మరోసారి ప్రశ్నించారు. ట్రంప్ మాటలు అబద్ధాలని మోడీ చెబితే.. అసలు నిజాలు బయటకొస్తాయని.. అందుకే ఆయన ఏమీ మాట్లాడలేకపోతున్నారని స్పష్టమవుతోందని తెలిపారు! మరోవైపు... భారత ప్రధాని నరేంద్ర మోడీని ట్రంప్ పాములా చుట్టుకున్నారని.. మోడీ ప్రస్తుతం బలహీన స్థితిలో ఉన్నారని.. చాలా విషయాలు దాచిపెడుతున్నారని.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు.

# మాధవ్ మర్మం: సీమలో బీజేపీ పాగా.. ఈజీయేనా?



హైదరాబాద్ పెన్ పవర్: ఏపీ బీజేపీ కొత్త చీఫ్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆర్ ఎస్ ఎస్ మూలాలు ఉన్న నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్... గత రెండు రోజులుగా రాయలసీమ ప్రాంతంలో విస్తృతంగా పర్యటిస్తు న్నారు. ఈ సందర్భంగా ఆయన చేస్తున్న వ్యాఖ్యలు.. పార్టీలో జోష్ పెంచే అవకాశం ఉన్నా.. క్షేత్రస్థాయిలో మా త్రం ఆయన అనుకుంటున్నట్టుగా పార్టీ పుంజుకునే అవకాశం కనిపించడం లేదు. ఇంతకీ మాధవ్ పదే పదే చెబుతున్న మాట.. ఏంటంటే.. వచ్చే ఎన్నికల్లో సీమలో బీజేపీ సగానికి పైగా సీట్లలో విజయం సాధి స్తుందనే!. రాయలసీమ జిల్లాల్లో మొత్తం 53 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వీటిలో సగం అంటే.. 25 పైనే. మరి ఆ రేం జ్‌లో విజయం అంటే.. బీజేపీకి సాధ్యమేనా? అనేది ప్రశ్న. గత ఏడాది ఎన్నికల్లో జమ్మలమడుగు నియో జకవర్గంలో విజయం దక్కించుకున్నారు. అయితే.. బీజేపీ ఎప్పుడు గెలిచినా.. టీడీపీతో పొత్తు ఉన్నప్పు డు మాత్రమే సాధ్యమవుతోంది. టీడీపీతో పొత్తు కాదని.. 2019లో ఒంటరి పోరాటం చేసినప్పుడు చాలా మంది డిపాజిట్లు కూడా కోల్పోయారు. సో.. పొత్తులో ఉంటేనే బీజేపీని ప్రజలు గుర్తిస్తున్నారు. ఇక, పొత్తు ఉంటుందని చెబుతున్న నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోనూ అన్నో ఇన్నో సీట్లు గెలుచుకునే అవకాశం ఉంటుంది. కానీ, మాధవ్ చెబుతున్నట్టుగా.. ఆయన రాజకీయ మర్మం మాత్రం సాకారం అయ్యే పరిస్థితి లేదు. ఎందుకంటే.. గుండుగుత్తగా 53 సీట్లలో బీజేపీకి 25 సీట్లు ఇచ్చేసే ఆలోచన టీడీపీ చేయదు. ఒకవేళ ఇచ్చినా.. సీమకు బీజేపీ ఏం చేసిందన్న ప్రశ్నలు తెరమీదికి వస్తాయి. సుదీర్ఘకాలంగా.. విభజన చట్టంలోనే ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీకి కేంద్రం మొండి చేయి చూపిస్తూనే ఉంది. ఇప్పటికీ.. సీమలో ఏర్పాటు కావాల్సిన రైలు ప్రాజెక్టులు ఎక్కడివక్కడే ఉన్నాయి. ఇటీవల ఒక్క రైలు ప్రాజెక్టును మాత్రం ఇచ్చారు. తిరుపతి– కాట్పాడిమధ్య డబుల్ లైన్ మంజూరు చేశారు. ఇది తప్ప సీమకు ఏం చేశారన్నది ప్రశ్న. ఇక, ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్టు విషయంపై బీజేపీ చేసిన ప్రయత్నం కూడా ఏమీ లేదు. చంద్రబాబు పదిసార్లు ఢిల్లీ తిరిగారు. మరి బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రులు కనీసం పట్టించుకున్న దాఖలానే లేదు. అలాంటప్పుడు.. సీమలో బీజేపీ పాగా వేయాలని మాధవ్ చెబుతున్న మాట... ఏమేరకు సాకారం అవుతుంది? అనేది ప్రశ్న. ఏదేమైనా.. బీజేపీ వ్యూహం ప్రకారం అడుగులు వేస్తే.. వైసీపీ ఓటు బ్యాంకును మాత్రం చీల్చే అవకాశం ఉంటుంది.

# ఓ టీచర్ చేయాల్సిన పనేనా ఇది..చిన్నారి ప్రైవేట్ పార్ట్స్‌పై ఏం చేసిందో చూడండి



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబైలోని నల్లసోపారాలో షాకింగ్ ఘటన..స్కూల్లో 8ఏళ్ల విద్యార్థిపై టీచర్ అమానుష దాడి..విద్యార్థి ప్రైవేట్ పార్ట్స్?లో కోలిన్ స్ప్రే చేసింది. ఈ దురదృష్టకర,అమానవీయ చర్య స్థానికుల్లో దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రజలు,మీడియా ఈ ఘటనను ఖండిస్తూ సమాజంలో మరింత కఠినమైన చట్టాల అవసరాన్ని డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే..

జూలై 23న ఈ ఘటన జరిగింది. ముంబై సమీపంలోని నల్లసోపారాలో హెూవార్డ్ ఇంగ్లీష్ స్కూల్‌కు చెందిన నిదా నిజాముద్దీన్ అనే ఉపాధ్యాయురాలు ఈ దారుణానికి పాల్పడింది. విద్యార్థినుంచి దుర్వాసన వస్తుందనే ఫిర్యాదు మేరకు 8 ఏళ్ల బాలుడి ప్రైవేట్ భాగంలో కాలిన్ స్ప్రే చేసింది. ఏunexplored_vasai అనే ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ లో ఈ మొత్తం సంఘటనను షేర్ చేయడంతో వైరల్ అయింది. ఇంటర్నెట్‌లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది.

ఈ సంఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు, స్థానికులు ఫిర్యాదు చేశారు. టీచర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర విద్యా శాఖ దర్యాప్తులో టీచర్ విద్యార్థిపై అనుమానుష దాడికి పాల్పడినట్టు రుజువైంది. ఈ ఘటనతో హెూవార్డ్ ఇంగ్లీష్ స్కూల్ రాష్ట్ర విద్యా శాఖ దృష్టికి వచ్చింది. స్కూల్ ను వెంటనే మూసివేయాలని విద్యాశాఖ ఆదేశించింది. ఈ స్కూల్ పై గతంలో కూడా ఆరోపణలు ఉన్నాయి. ఆ స్కూల్ ఔరంగాబాద్ లోని వేరే స్కూల్ నుండి లీవింగ్ సర్టిఫికేట్ (%ాజ%) జారీ చేస్తోందని తేలడంతో హెూవార్డ్ స్కూల్ రిజిస్ట్రేషన్ ,చట్టబద్ధత గురించి తీవ్రమైన ఆందోళనలు వెల్లువెత్తాయి.

నెటిజన్ల ఏమంటున్నారంటే.. టీచర్ చర్యను నెటిజన్లు తీవ్రంగా ఖండించారు. విద్యార్థి భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. "ఉపాధ్యాయులు ఎలా ఆలోచిస్తారో ,ప్రవర్తిస్తారో అతను అలా ఉంటే..వారు ఆ వృత్తిలో పనిచేసేందుకు అర్హులు కాదు" అని ఓ నెటిజన్ రాశారు. స్థానికుడైన ఇన్‌స్టాగ్రామ్ యూజర్ ఇలా వ్రాశాడు.. హెూవార్డ్ స్కూల్ మా ప్రాంతంలో ఉంది.. అది ఒక నివాస భవనంలో నిర్వహిస్తున్నారు. దానిని పాఠశాలగా ఎలా గుర్తించారో తెల్వట్లేదు అని రాశారు.

# ఉద్యోగం కోల్పోయిన H1B వీసా దారులకు శుభవార్త




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో H1B వీసాపై ఉద్యోగం చేస్తున్న భారతీయులకు ఉద్యోగం కోల్పోవడం ఒక పెద్ద సవాలు. ఉద్యోగం పోగానే 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లాలని చాలా మంది భావిస్తుంటారు. అయితే, ఇది పూర్తిగా నిజం కాదని సరైన చట్టపరమైన మార్గాలను అనుసరిస్తే అమెరికాలోనే కొనసాగే అవకాశం ఉందని ఇమ్మిగ్రేషన్ నిపుణులు చెబుతున్నారు. 60 రోజుల గ్రేస్ పీరియడ్ అనేది ఒక "లైఫ్‌లైన్" లాంటిదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచిస్తున్నారు.

**ఉద్యోగం కోల్పోయిన తర్వాత ఉన్న అవకాశాలు**

ఉద్యోగం కోల్పోవడం వల్ల వీసా స్టేటస్‌పై ప్రభావం పడుతుంది. అయితే యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ కొన్ని చట్టబద్ధమైన మార్గాలను అందిస్తుంది. వాటిలో ముఖ్యమైనవి.. వేరే నాన్‌ఇమిగ్రెంట్ స్టేటస్‌కి మారటం ఉదాహరణకు, టూరిస్ట్ వీసా (%దీ%2)కు మారడానికి దరఖాస్తు చేసుకోవచ్చు. వీసా స్టేటస్‌ను మార్చడానికి లేదా సర్దుబాటు చేయడానికి దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్త ఉద్యోగదారుడి ద్వారా కొత్త H1B పిటిషన్ దాఖలు చేయించడం.. కొత్త ఉద్యోగం లభించినట్లయితే, కొత్త యజమాని ద్వారా H1B పిటిషన్ దాఖలు చేయించుకోవచ్చు. కంపెల్లింగ్ సర్కంస్టాన్సెస్ ద్వారా వర్క్ పర్మిట్ ( ) కోసం దరఖాస్తు చేయవచ్చు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో, వర్క్ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ దశల్లో ఏదైనా చర్యను 60 రోజుల్లోపు ప్రారంభిస్తే %ఖూజ×ూ% మీ స్టేటస్‌ను "ఆథరైజ్డ్ స్టే"గా పరిగణించవచ్చని, తద్వారా మీరు దేశం విడిచిపెట్టకుండా చట్టబద్ధంగా ఉండే అవకాశం ఉందని నిపుణులు తెలిపారు.

**అపోహలు వద్దు:**

చాలా మంది ఈ 60 రోజుల గ్రేస్ పీరియడ్ గురించి సరైన అవగాహన లేకుండా ఇంటర్నెట్‌లో లభించే అప్రమాణిత సమాచారం ఆధారంగా హడావుడిగా అమెరికా విడిచిపోతుంటారు. అయితే ఇమ్మిగ్రేషన్ న్యాయవాదుల ప్రకారం, సకాలంలో సరైన పిటిషన్ లేదా అప్లికేషన్ వేస్తే చట్టపరంగా కొనసాగవచ్చు.

**కుటుంబంపై ప్రభావం:**

H1B వీసా దారులు తమ స్టేటస్ మార్చకపోతే, అది వారిపై మాత్రమే కాకుండా, %ఎ%4 వీసాపై ఉన్న వారి కుటుంబ సభ్యులపైనా ప్రభావం చూపుతుంది. అందుకే నిర్ణయాలు ఆలస్యం చేయకుండా సరైన సలహా తీసుకొని ముందడుగు వేయడం చాలా ముఖ్యం.

**ఏమి చేయాలి?**

ఉద్యోగం పోగానే ఆందోళన చెందకుండా కొన్ని చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వీసా స్టేటస్‌పై ప్రతికూల ప్రభావం పడకుండా చూసుకోవాలి. వెంటనే ఇమ్మిగ్రేషన్ న్యాయవాదుల సలహా తీసుకోవాలి. కొత్త ఉద్యోగ అవకాశాల కోసం చురుకుగా ప్రయత్నించాలి. అవసరమైతే వేరే వీసాకి మారే దిశగా దరఖాస్తు చేసుకోవాలి. ఉద్యోగం కోల్పోవడాన్ని ఒక ముగింపుగా భావించకుండా కొత్త అవకాశానికి ఆరంభంగా చూడాలని, చట్టాన్ని అర్థం చేసుకుని ముందుగానే చర్యలు తీసుకుంటే అమెరికాలోనే కొనసాగవచ్చని ఇమ్మిగ్రేషన్ నిపుణులు భరోసా ఇస్తున్నారు. "జాగ్రత్తగా చట్టబద్ధంగా ఆశతో ముందుకు పోవాలి" అని వారు పిలుపునిచ్చారు.

# రోజూ వ్యాయామంతో..క్యాన్సర్‌కు చెక్ !.. అధ్యయనాలు ఏం చెబుతున్నాయంటే




**హైదరాబాద్ పెన్ పవర్:** క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్నప్రధాన ఆరోగ్య సమస్యల్లో ఒకటి. అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధన సంస్థ ప్రకారం..2022లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 20 మిలియన్ కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. 9.7 మిలియన్ క్యాన్సర్ సంబంధిత మరణాలు సంభవించాయి. అటువంటి ప్రాణాంతమైక వ్యాధిని నివారించడం ఎలా..? క్యాన్సర్‌ను నియంత్రించడంలో,దాని ప్రభావాన్ని తగ్గించడంలో వ్యాయామం ఒక కీలకమైన చర్యగా మారుతోందంటున్నారు పరిశోధకులు. ఆస్ట్రేలియాకు చెందిన ఎడిత్ కోవాన్ విశ్వవిద్యాలయం ఇటీవల చేసిన పరిశోధనలు ఈ విషయాన్ని తేల్చి చెప్పాయి. వ్యాయామం క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుందో వెల్లడించాయి. ఈ అధ్యయనం ఆధారంగా క్యాన్సర్ నివారణలో వ్యాయామం ప్రాముఖ్యత ,దానిని రోజువారీ జీవనంలో ఎలా అమలు చేయవచ్చో పూర్తి వివరాల్లోకి వెళితే..

ఎడిత్ కోవాన్ విశ్వవిద్యాలయం పరిశోధకుడు ఫ్రాన్సిస్కో బెట్టారిగా నేతృత్వంలోని అధ్యయనం ప్రకారం..వ్యాయామం సమయంలో కండరాలు విడుదల చేసే మయోకిన్‌లు (ప్రోటీన్లు) క్యాన్సర్ కణాల పెరుగుదలను 20-నుంచి30శాతం తగ్గిస్తాయి. ఈ మయోకిన్‌లు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి.

**రెసిస్టెన్స్ ట్రైనింగ్, HIIT:**

రెసిస్టెన్స్ ట్రైనింగ్ (వెయిట్ లిఫ్టింగ్, బాడీవెయిట్ వ్యాయామాలు) ,హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ ఒకే సెషన్‌లో మయోకిన్ స్థాయిలను పెంచుతాయి. రొమ్ము క్యాన్సర్ బాధితులపై జరిగిన అధ్యయనంలో వ్యాయామం ముందు, వెంటనే, 30 నిమిషాల తర్వాత మయోకిన్ స్థాయిలలో స్థిరమైన పెరుగుదల కనిపించింది.

**చికిత్సలో వ్యాయామం:**

క్యాన్సర్ చికిత్స సమయంలో లేదా ఆ తర్వాత వ్యాయామం చేయడం శరీర సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది,మరణ రేటును తగ్గిస్తుందని పరిశోధనల్లో తేలింది. రొమ్ము, కొలొరెక్టల్, ప్రోస్టేట్ క్యాన్సర్ రోగులలో వ్యాయామం మనుగడ రేటును మెరుగుపరుస్తుందని ఆధారాలు సూచిస్తున్నాయి.

**వ్యాయామం ప్రయోజనాలు**

**క్యాన్సర్ కణాల నిరోధం:** మయోకిన్‌లు క్యాన్సర్ కణాల విభజనను నిరోధిస్తాయి ,ట్యూమర్ పెరుగుదలను తగ్గిస్తాయి.

రోగనిరోధక శక్తి: వ్యాయామం రోగనిరోధక కణాల సెల్స్, T-సెల్స్) యాక్టివిటీని పెంచుతుంది.

మానసిక ఆరోగ్యం: వ్యాయామం ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గిస్తుంది. ఇవి క్యాన్సర్ రోగులలో సాధారణం.

జీవన నాణ్యత: చికిత్స సమయంలో అలసటను తగ్గించి, శారీరక సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**ఊబకాయం నియంత్రణ:** అధిక బరువు క్యాన్సర్ రిస్క్‌ను పెంచుతుంది కాబట్టి, వ్యాయామం బాడీ మాస్ ఇండెక్స్ (BMI) నియంత్రణలో సహాయపడుతుంది.

వ్యాయామం రకాలు ,సిఫారసులు..

ప్రపంచ ఆరోగ్య సంస్థ ,క్యాన్సర్ నిపుణుల సిఫార్సుల ఆధారంగా..క్యాన్సర్ నివారణ ,చికిత్సలో వ్యాయామం కీలక చర్య.

**రెసిస్టెన్స్ ట్రైనింగ్:**

వెయిట్ లిఫ్టింగ్, రెసిస్టెన్స్ బ్యాండ్స్, బాడీవెయిట్ వ్యాయామాలు (పుష్-అప్స్, స్క్వాట్స్). వారానికి 2-నుంచి 3 సెషన్లు, 20నుంచి -30 నిమిషాలు చేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని పరిశోధనల్లో తేలింది.

**హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ (HIIT):**

తీవ్రమైన వ్యాయామం (స్ప్రింటింగ్, జంపింగ్ జాక్స్) ,విశ్రాంతి తో కూడిన సెషన్లు.

ఈ వ్యాయామం వారానికి 2 సెషన్లు చేస్తే చాలు. 15నుంచి -20 నిమిషాలు.

**ఏరోబిక్ వ్యాయామం:** వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, ఈత. వారానికి 150 నిమిషాల మోడరేట్ ఏరోబిక్ వ్యాయామం లేదా 75 నిమిషాల తీవ్రమైన ఏరోబిక్ వ్యాయామం చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

**యోగా ,స్ట్రెచింగ్:** ఒత్తిడి తగ్గించడానికి ,శరీర సౌలభ్యాన్ని పెంచడానికి యోగా, పైలేట్స్ వంటి వ్యాయామం అవసరం. వారానికి 2నుంచి -3 సెషన్లు, 20నుంచి -30 నిమిషాలు చేయాలి

**క్యాన్సర్ రోగులకు వ్యాయామం సిఫార్సులు**

వ్యాయామం ప్రారంభించే ముందు ఆంకాలజిస్ట్ లేదా ఫిజియోథెరపిస్ట్ సలహా తీసుకోవాలి.

చికిత్స దశ, రోగి శారీరక సామర్థ్యం ఆధారంగా వ్యాయామం రూపొందించాలి.

**తక్కువ నుంచిప్రారంభం:** 10నుంచి -15 నిమిషాల చిన్న సెషన్లతో ప్రారంభించి క్రమంగా పెంచడం.

**సురక్షిత వాతావరణం:** గాయాలను నివారించడానికి సరైన సామగ్రి (షూస్, మ్యాట్స్) ఉపయోగించడం.

**చికిత్స సమయంలో:** కీమోథెరపీ లేదా రేడియోథెరపీ సమయంలో తక్కువ తీవ్రత వ్యాయామాలు వాకింగ్, స్ట్రెచింగ్ చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# మధ్యతరగతి అనే మైండ్‌సెట్‌లోనే భారతీయులు : డబ్బు సంపాదించినా అవే జ్ఞాపకాల్లో..!




**హైదరాబాద్ పెన్ పవర్:** మధ్యతరగతి జీవితం అనేది డబ్బుకు సంబంధించిన విషయం మాత్రమే కాదు అదొక జ్ఞాపకం. 1990కి ముందు పుట్టిన ప్రజలు ఎక్కువగా తమను తాము మధ్యతరగతికి చెందిన వారిగా భావిస్తుంటారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరగటాన్ని ఒక గౌరవంగా భావిస్తుంటారు. చాలా మంది కుటుంబాలు ప్రస్తుతం సంపన్నులుగా మారినప్పటికీ వారి జ్ఞాపకాలు మాత్రం ఇంకా మధ్యతరగతి అనే ఆలోచనలోనే మిగిలిపోయాయి. మధ్యతరగతిలో పుట్టినవారికి కోరుకున్నవి వెంటనే దొరికేవి కావు. కావాల్సి వాటి కోసం కొంత పోరాయం, చిన్న విజయాలను తీపి జ్ఞాపకాలుగా మార్చుకోవటం చాలా మందికి అలవాటు. చిన్నప్పటి నుంచి ముఖ్యమైనవాటికే ప్రాధాన్యత ఇస్తూ.. అవసరాలు మినహా డబ్బును దాచుకోవటం, అద్దెలు సైకిల్ తీసుకుని నడపటం, ఇంట్లో అమ్మ ఇచ్చే రూపాయి లేదా రెండు రూపాయలతో స్కూల్లో కొనుక్కోవటం ఇలా ప్రతిదీ ఒక తీపి జ్ఞాపకమే. కొనే ఒక్క వస్తువైనా బేరాలాడటం, పాడైన వస్తువులు బాగుచేసుకుని మరీ వాడుకోవటం ఇలా డబ్బులతో సంబంధం లేని ఎన్నో జ్ఞాపకాల నియమే మధ్యతరగతి బాల్యం.

దశాబ్దాల తర్వాత జీవితంలో సక్సెస్ చూసి, వ్యాపారవేత్తలుగా ఆస్తులు కూడబెట్టినప్పటికీ చాలా మంది తమను తాము మధ్యతరగతి జ్ఞాపకాల్లోనే ఉంచుకుంటుంటారు. తమను తాము మధ్యతరగతి వ్యక్తులుగానే పరిగణిస్తుంటారు. వారి పిల్లలకు మంచి జీవితాన్ని ఇవ్వటానికి గ్లోబలైజేషన్, మంచి కెరీర్, విద్య దోహదపడ్డాయి. ఈరోజుల్లో విమాన ప్రయాణాల నుంచి లగ్జరీ ట్రిప్స్ వరకు అన్నీ సర్వసాధారణంగా మారినప్పటికీ చాలా మంది తమ పిల్లలకు తమ అలవాట్లను పాసాన్ చేస్తున్నారు. అయితే ఇదే మైండ్ సెట్ చూపటం తర్వాతి తరాల వారికి ఇబ్బందికరంగా ఉంటుందనే వాదనలు కూడా ఉన్నాయి. అయితే మధ్యతరగతి జీవితం ఏ పాఠాల పుస్తకంలో చూపించని నేర్పని విషాయాలను నేర్పిస్తుంది. అయితే అవసరాలకు కోరికలకు మధ్య చిన్న గీతను ఇది ఏర్పరచి దేనికి ప్రాధాన్యత ఇవ్వాలనే క్లారిటీని ఇస్తుందని మాత్రం చెప్పవచ్చు.

# బాలయ్య - కోరిక తీర్చనున్న చంద్రబాబు!



**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ ఎమ్మెల్యే, హిందూపురం శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణ కోరికను తీర్చే దిశగా సీఎం చంద్ర బాబు అడుగులు వేస్తున్నారా? అదేసమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రజల డిమాండ్లను పరిష్కరిం చేందుకు ప్రయత్నం చేస్తున్నారా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. బాలయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గాన్ని.. మరికొన్ని నియోజకవర్గాలతో కలిపి(కదిరి, ధర్మవరం, పెనుకొండ, పుట్టపర్తి, మడకశిర(ఎస్సీ)) ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయనున్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 26 జిల్లాలు ఉన్నాయి. వాస్తవానికి రాష్ట్ర విభజన సమయంలో 13 జిల్లాలు మాత్రమే ఉన్నాయి. అయితే.. వైసీపీ హయాంలో జగన్.. ఈ జిల్లాలను పార్లమెంటు నియోజకవర్గం పరిధిని ఆధారంగా చేసుకుని 25 జిల్లాలు ఏర్పాటు చేయాలని అనుకున్నారు. దీనిపై అధ్యయనం కూడా చేయించారు. అయితే.. అరకు పార్లమెంటు స్థానం విస్తారంగా ఉండడం.. సుదూర ప్రాంతాలు కూడా దీనిలో కలిసి ఉండడంతో ఈ నియోజకవర్గాన్ని రెండుగా విభజించారు. దీంతో మొత్తంగా 26 జిల్లాలు ఏర్పడ్డాయి.

కానీ.. కొత్త జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ.. జిల్లాల పరిధిలు నిర్ణయించడంలోనూ.. జగన్ ప్రభుత్వం ప్రజ ల విజ్ఞప్తులను పట్టించుకోలేదన్న వాదన ఉంది. ఇదే కోనసీమ జిల్లాలో కాష్టాన్ని రగిలించింది. హిందూపు రం, రాజంపేటల్లోనూ.. తీవ్ర రాజకీయ వివాదాలకు దారితీసింది. ఆ సమయంలోనే చంద్రబాబు.. ప్రజల విజ్ఞప్తుల మేరకు.. వారి కోరిక మేరకు తాము అధికారంలోకి వచ్చాక మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు. తాజాగా ఈ వ్యవహారంపై ప్రభుత్వం పని ప్రారంభించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టనున్న నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీ నాటికి... జిల్లాలు, మండలాల సరిహద్దులను మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే చేసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాలకు ఇటీవల తేల్చి చెప్పింది. మళ్లీ.. 2028 వరకు ఎలాంటి మార్పులు చేయడానికి వీల్లేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాలను 32 జిల్లాలకు పెంచే దిశగా ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేసింది. ఆగస్టు రెండో వారంలోనే దీనిపై గెజిట్ ఇవ్వనున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## అది ఫైనల్ అయినా సరే.. బాయ్‌కాట్ చేసే వాళ్లం: ఇండియా ఛాంపియన్స్

- ఇంగ్లండ్ వేదికగా వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 టోర్నీ
- బర్మింగ్‌హామ్‌లో జరగాల్సిన భారత్, పాక్ సెమీస్ మ్యాచ్ రద్దు
- మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసిన ఇండియా ఛాంపియన్స్
- ఒకవేళ టైటిల్ పోరుకు అర్హత సాధించి అక్కడా పాక్ ప్రత్యర్థిగా ఉన్నా ఇదే నిర్ణయం తీసుకునేవాళ్లమని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్)లో చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ మధ్య గురువారం బర్మింగ్‌హామ్‌లో జరగాల్సిన సెమీస్ మ్యాచ్ రద్దైంది. పహల్గాం ఉగ్రదాడి, రాజకీయ కారణాల నేపథ్యంలో ఇదివరకే లీగ్ దశలో దాయాదితో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసిన యువరాజ్ సింగ్ సేన.. కీలకమైన సెమీస్‌లోనూ అదే నిర్ణయానికి కట్టుబడి ఉంది. దీంతో టోర్నీ నుంచి భారత్ వైదొలగగా.. పాక్ నేరుగా ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ఈ క్రమంలో తాము ఒకవేళ టైటిల్ పోరుకు అర్హత సాధించి అక్కడా పాక్ ప్రత్యర్థిగా వచ్చినా ఇదే నిర్ణయం తీసుకునేవాళ్లమని ఇండియా ఛాంపియన్స్ ఆటగాళ్లు వెల్లడించారు. "మేం పాక్‌తో ఆడటం లేదు. మాకు ఎప్పుడైనా సరే దేశం ముఖ్యం. దేశం కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడానికి సంకోచించం. భారత జట్టు సభ్యులుగా మేం ఎప్పుడూ గర్వపడుతూనే ఉంటాం. ఎలాంటి పరిస్థితుల్లోనూ మా దేశాన్ని ఎప్పటికీ నిరాశపరచం. మేము సెమీ ఫైనల్‌కు చేరుకున్న తర్వాత మ్యాచ్‌ను రద్దు చేసుకున్నాం. ఒకవేళ ఫైనల్‌కు చేరి అక్కడా పాకిస్థాన్ ప్రత్యర్థిగా ఎదురైనా సరే ఇదే నిర్ణయం తీసుకునేవాళ్లం. మేమంతా ఒకే మాటపై నిలబడతాం" అని ఇండియా ఛాంపియన్స్ ప్లేయర్ ఒకరు తెలిపారు.

## సెంచరీలు అడ్డుకోవడం కాదు.. దమ్ముంటే అలా చేయాల్సింది: ఇంగ్లాండ్‌కు లియాన్ కౌంటర్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, ఇంగ్లాండ్ మధ్య ఆదివారం (జూలై 27) ముగిసిన నాలుగో టెస్ట్ డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ చివరి రోజు హై డ్రామా చోటు చేసుకుంది. మాంచెస్టర్ వేదికగా ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ఐదో రోజు ఆటలో భాగంగా ఇరు జట్ల మధ్య చిన్న వాగ్వాదం చోటు చేసుకుంది. ఐదో రోజు ఆట మరో 15 ఓవర్లు ఉండగా ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ డ్రా చేసుకోవాలని జడేజా దగ్గరకు వచ్చి షేక్ హ్యాండ్ ఇవ్వాలని చూశాడు. అయితే అప్పటికే సుందర్, జడేజా ఇద్దరూ కూడా సెంచరీలకు దగ్గరలో ఉండడంతో మన జట్టు డ్రా కు అంగీకరించలేదు.



జడేజా, సుందర్ ఇద్దరూ కూడా షేక్ హ్యాండ్ ఇవ్వడానికి నిరాకరించడంతో ఇంగ్లాండ్ తీవ్ర నిరాశకు గురైంది. ఈ సమయంలో ఇంగ్లాండ్ ఆటగాళ్లు జడేజా దగ్గరకు వెళ్లి నువ్వు బ్రూక్ బౌలింగ్ లో సెంచరీ కొట్టాలనుకుంటున్నావా అని జడేజాను తక్కువ చేసి మాట్లాడారు. దీంతో ఇంగ్లాండ్ క్రీడా స్ఫూర్తి మరచి భారత ఆటగాళ్లను అగౌరవపరిచేలా మాట్లాడారని విమర్శలు వచ్చాయి. ఈ విషయంపై ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ నాథన్ లియోన్ మాట్లాడుతూ ఇంగ్లాండ్ కు అదిరిపోయే కౌంటర్ ఇచ్చాడు. "ఆటగాళ్ల సెంచరీలు ఆపడం కాదు.. సెంచరీలు చేయకుండా మీ బౌలింగ్ తో వారిని అడ్డుకొని ఉండాల్సింది". అని లియాన్ అన్నాడు.

నాలుగో రోజు లంచ్ కు ముందు రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ కు దిగిన టీమిండియా తొలి ఓవర్ లోనే రెండు వికెట్లు కోల్పోయింది. సాయి సుదర్శన్, జైశ్వాల్ ఖాతా తెరవకుండానే పెవిలియన్ కు చేరారు. ఈ దశలో భారత జట్టు ఓటమి ఖాయమని దాదాపు ప్రతి ఒక్కరు భావించారు. ఐదు సెషన్ లు.. 150 పైగా ఓవర్లు.. రిషబ్ పంత్ కు గాయం.. తొలి ఓవర్ లోనే రెండు వికెట్లు.. ఈ మ్యాచ్ ఫలితం చివరకు డ్రా అవుతుందని ఎవరైనా అనుకుంటారా.. కానీ గిల్ సేన అద్భుతం చేసింది. నాలుగో రోజు ఓపెనర్ రాహుల్, కెప్టెన్ శుభమాన్ గిల్ పట్టుదలతో భారత జట్టు 2 వికెట్లకు 174 పరుగులతో నాలుగో రోజును ముగించింది. దీంతో డ్రా పై ఆశలు చిగురించాయి. ఐదో రోజు తొలి సెషన్ లో రాహుల్, గిల్ ఔట్ కావడంతో డ్రా పై ఆశలు వదిలేసుకున్నారు. అయితే చివరి రోజు చివరి రెండు సెషన్ లలో సుందర్, జడేజా అసమాన పోరాటంతో జట్టును నిలబెట్టారు. రెండు సెషన్ లో కూడా ఇంగ్లాండ్ బౌలర్లకు ఏ మాత్రం ఛాన్స్ ఇవ్వకుండా స్పెషలిస్ట్ బ్యాటర్ల వలే ఆడారు. దీంతో ఒకదశలో డ్రా కోసం పోరాడుడిన మన జట్టు.. ఇంగ్లాండ్ జట్టు వచ్చి డ్రా ఇస్తారా అనే అడిగే పరిస్థితికి తీసుకొచ్చారు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా 358 పరుగులకు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ 669 పరుగుల భారీ స్కోర్ చేసింది. రెండో ఇన్నింగ్స్ లో ఇండియా 4 వికెట్ల నష్టానికి 425 పరుగులు చేసింది. మ్యాచ్ డ్రా కావడంతో ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో ప్రస్తుతం ఇంగ్లాండ్ 2–1 ఆధిక్యంలో నిలిచింది.

## 46 ఏళ్ళ సునీల్ గవాస్కర్ రికార్డ్ బద్దలు.. కెప్టెన్‌గా గిల్ సరికొత్త చరిత్ర

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ ఇంగ్లాండ్ సిరీస్ లో ఒక్కొక్క రికార్డ్ బద్దలు కొట్టుకుంటూ వెళ్తున్నాడు. గురువారం (జూలై 31) ఓవల్ స్టేడియంలో ప్రారంభమైన ఐదో టెస్టులో మరో రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ సిరీస్ లో ఇప్పటివరకు 737 పరుగులు చేసిన గిల్.. ఒకే టెస్ట్ సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్ గా నిలిచాడు. 11 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఈ టీమిండియా కెప్టెన్ ఈ ఘనతను అందుకున్నాడు. 1979లో వెస్టిండీస్‌పై గవాస్కర్ 732 పరుగులు చేసిన రికార్డ్ ను బ్రేక్ చేసి టాప్ లోకి వెళ్ళాడు.



46 ఏళ్లుగా పదిలంగా ఉన్న ఈ రికార్డ్ ను బ్రేక్ చేసి కెప్టెన్ గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. రాహుల్ ఔటైన తర్వాత క్రీజ్ లోకి వచ్చిన గిల్ ప్రస్తుతం 3 ఫోర్లతో 15 పరుగుల బ్యాటింగ్ చేస్తున్నాడు. ఒకే టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా గవాస్కర్ రికార్డును బద్దలు కొట్టడానికి శుభ్‌మాన్ గిల్ కేవలం 53 పరుగుల దూరంలో ఉన్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లో గవాస్కర్ 154.8 సగటుతో 774 పరుగులు చేశాడు. 54 ఏళ్లుగా ఈ రికార్డ్ చెక్కు చెదరకుండా పదిలంగా ఉంది. మరి ఈ రికార్డ్ ను బ్రేక్ చేస్తాడో లేదో చూడాలి.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా తొలి సెషన్ లో రెండు వికెట్లు కోల్పోయింది. లంచ్ కు ముందు తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా 2 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసింది. ఫామ్ లో ఉన్న రాహుల్ (14) తో పాటు జైశ్వాల్ (2) ఔటయ్యాడు. క్రీజ్ లో కెప్టెన్ గిల్ (15), సాయి సుదర్శన్ (25) ఉన్నారు.తొలి సెషన్ కు ముందు సడన్ గా భారీ వర్షం రావడంతో ఆట నిలిచిపోయింది.



నలుపు రంగులో ఉన్న నియా శర్మ ఫోటోలు దవడ పడిపోయాయి

## మినీ స్కర్ట్‌లో అషు గ్లామర్ బ్లాస్ట్



టాలీవుడ్ గ్లామర్ వరల్డ్‌లో అడుగుపెట్టిన తర్వాత అషు రెడ్డి స్టైల్, స్వాగ్‌కి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పడింది. బిగ్ బాస్ షోలో తన ఉత్సాహభరితమైన బాడీ లాంగ్వేజ్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ, తాజాగా తన గ్లామరస్ లుక్స్ తో మరోసారి నెట్టింట తెగ దూసుకుపోతోంది. షేర్ చేసిన ఫోటోషూట్‌లో అషు రెడ్డి రెడ్ కలర్ ఫ్లోరల్ టాప్, బ్లాక్ మినీ స్కర్ట్‌లో స్టన్నింగ్‌గా మెరిసిపోయింది.

ఈ లుక్‌లో ఆమె వేషధారణ మాత్రమే కాదు, హైహీల్స్, హెయిర్ ఫ్లిప్, ఎక్స్‌ప్రెషన్లు అన్నీ కలసి ఒక స్టైలిష్ స్టేట్మెంట్ లా మారాయి. "నా హీల్స్ నిన్ను ఎత్తుగా చేస్తాయని నాకు తెలుసు.%"%" అనే క్యాప్షన్‌తో ఆమె పోస్ట్‌కి యూత్ నుంచి రెస్పాన్స్ జెట్ స్పీడ్‌లో వచ్చింది. వేలల్లో లైకులు, ఆకట్టుకునే కామెంట్లతో ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ లుక్ చూస్తే క్లాస్‌కు గ్లామర్ ఎలా జోడించాలో అషుతో నేర్చుకోవాలి అంటున్నారు నెటిజన్స్.ఇక అషు కెరీర్ విషయానికొస్తే, సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ బ్యూటీ, డబ్‌స్మాష్‌తో మొదలైన ప్రయాణం టీవీ నుంచి సినిమాల వరకు విస్తరించింది. బిగ్ బాస్ సీజన్ 3 ఆమెకు మంచి గుర్తింపు తీసుకువచ్చింది. ఆ షో ద్వారా ఆమె మాస్ ఆడియెన్స్‌లో తన ప్రత్యేకతను చూపించింది. ఆ తర్వాత కొన్ని స్పెషల్ షోలు, ఈవెంట్ హోస్టింగ్, గ్లామర్ ఫోటోషూట్లతో తనదైన గుర్తింపును క్రియేట్ చేసుకుంది.

అషు రెడ్డి స్పష్టంగా తెలుసుకొని ప్రయాణిస్తున్న విషయమేమిటంటే గ్లామర్ ద్వారా క్రేజ్ తెచ్చుకుంటే దానిని మెయింటైన్ చేయడమే అసలైన ఆర్ట్. ఆమె ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ చూస్తేనే తెలుస్తుంది.. ప్రతీ ఫోటోలో ఓ థీమ్ ఉంటుంది, ఒక ఫీల్ ఉంటుంది. ముఖ్యంగా స్టైలింగ్, మేకప్, పోజింగ్, డ్రెస్సింగ్ డిజైన్ అన్నిటిలోనూ ఎంతో కేర్ తీసుకుంటుంది. మొత్తానికి, అషు రెడ్డి ఈ తాజా గ్లామర్ ఫోటోషూట్‌తో మరోసారి తన స్థాయిని నిరూపించుకుంది.



సాక్షి మాలిక్ యొక్క అద్భుతమైన క్లిక్‌లు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com